శ్రీవారి మెట్టు వ్యాపారుల పొర్లుదండాలు

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: శ్రీవారి మెట్టు వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం టిటిడి పరిపాలన భవనం ముందు పొర్లు దండాలతో వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు పి.అంజయ్య, కుమ్మరి సంఘం అధ్యక్షులు కేశవులు మద్దతు తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి ఎస్.జయచంద్ర మాట్లాడుతూ వారం రోజులుగా వ్యాపారులు నిరసన చేస్తున్నా టిటిడి యాజమాన్యం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. యుగంధర్, చిట్టిబాబు, మల్లికార్జున, లోకనాథం, చిరంజీవి, నరసింహ పాల్గొన్నారు.

నిబంధనల మేరకే బదిలీలు : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: నిబంధనల మేరకే నిర్దేశిత గడువులోగా బదిలీలు చేపట్టాలని కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బదిలీలపై ఆంక్షలు సడలించి కొన్ని ముఖ్య శాఖలలో బదిలీలకు అనుమతి ఇచ్చిన నేపథ్యంలో జిల్లాలో పలు శాఖలలో జి. ఓ మేరకు బదిలీల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలపై జిల్లా కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ తో కలిసి మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బదిలీల నిబంధనల మేరకు ఐదు సంవత్సరాలు పూర్తి అయిన వారు కంపల్సరీ బదిలీ, రిక్వెస్ట్ బదిలీలు తదితర అంశాలు ప్రభుత్వం నుండి అందిన ట్రాన్సఫర్ జీఓ లోని నిబంధనల మేరకు చేపట్టాలని సూచించారు. ఎలాంటి అవకతవకలకు, ఫిర్యాదులకు తావు ఉండరాదని సూచించారు. కంపిటెంట్ అథారిటీ వారు సదరు బదిలీలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. చిత్తూరు, అన్నమయ్య, నెల్లూరు, తిరుపతి కలెక్టర్లు కలిసి చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. డిప్యూటీ సిఈఓ ఆది శేషా రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి చెన్నయ్య, గ్రామ వార్డు సచివాలయం అధికారిని సుశీల దేవి పాల్గొన్నారు.

ప్రతి అర్జీని పరిష్కరించాలి

'మీకోసం.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక' ద్వారా ప్రజల నుంచి అందే ప్రతి అర్జీని నిర్దేశిత గడువులోగా, నాణ్యతగా సకాలంలో పరిష్కరించాలని, ఫిర్యాదులు పరిష్కరించినవి మరలా రీ ఓపెన్ కాకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా శాఖఅధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సామాజిక భద్రత పెన్షన్లను ఆగస్టు నెలకు సంబంధించి సెప్టెంబర్ 1 ఆదివారం ఉదయం 6 కల్లా పంపిణీని ప్రారంభించాలని సూచించారు. కమిషనర్ నారపురెడ్డి మౌర్య, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ పాల్గొన్నారు.

జాతీయ నేత్రదాన పక్షోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ఈనెల 25 నుంచి సెప్టెంబర్ 8 వరకు 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించనున్న సందర్భంగా కలెక్టర పోస్టర్‌ను ఆవిష్కరించారు. నేత్రదానం చేసి అంధులకు చూపు ఇవ్వాలని కోరారు. డిఎంహెచ్ఒ డాక్టర్ శ్రీహరి, జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ మధుబాబు పాల్గొన్నారు.

పేరుకే ప్రాథమిక చికిత్స కేంద్రం

- ఆర్‌ఎంపిల చేతుల్లో ప్రజలప్రాణాలు
- ఇష్టారాజ్యంగా చికిత్సలు
- తుంగలో తొక్కిన నిబంధనలు
- పుట్టగొడుగులా పుట్టుకొస్తున్న ప్రైవేట్ క్లినిక్‌లు

ప్రజాశక్తి- పెద్దపంజాణి

జిల్లాలో వైరల్ జ్వరాలు, డెంగీ కేసులు ఎక్కువగా నమోదు అవుతుండడంతో వైద్యం వ్యాపారంగా మారింది. దీంతో మండలాల్లోని అన్ని గ్రామాల్లో వైద్యం పేరుతో ఆర్‌ఎంపి, పిఎంపిలు అందినకాడికి దండుకునే పనిలోపడ్డారు. ప్రభుత్వ వైద్యసేవలపై నమ్మకం ఏలని కొందరు ప్రైవేట్ ఆసుపత్రుల వైపు పరుగులు తీస్తున్నారు. దీంతో వైద్యవ్యాపారానికి ఢోకా లేకుండా పోయింది.

వర్షాకాలం వచ్చిందంటే సీజనల్ వ్యాధులతో పాటు దోమల వల్ల వచ్చే డెంగీ, మలేరియా వ్యాధుల వ్యాప్తి పెరిగి పల్లెలు మంచం పడుతున్నాయి.. ఇదే అదునుగా భావించి కొత్తకొత్త వైద్యం చేరుకున్న కొందరు ఆర్‌ఎంపి, పిఎంపిలు సైతం వైద్యులమని చెప్పుకుంటూ ప్రైవేట్ క్లీనిక్లు ఓపెన్ చేసి నిబంధనలు పాటించకుండా రోగులకు వారే ఇంజక్షన్లు, గ్లూకోజ్, యాంటీ బయాటిక్స్ అధిక మోతాదులో ఇచ్చేస్తున్నారు. దీంతో ప్రజలు కొందరు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడగడా మరికొందరు వైద్యం వికటించి చనిపోతున్నారు. సోమవారం జిల్లాలోని పలమనేరు పట్టణంలోని పాలపేటలోగల ఓ ప్రైవేట్ క్లీనిక్‌లోని పిఎంపి ఇంటర్ విద్యార్థికి వైద్యం చేయగా ఆ విద్యార్థికి వైద్యం వికటించి మరణించాడు.. ఇటువంటి ఘటనలు జిల్లాలో అనేకమే ఉన్నాయి.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న ఇటువంటి ఆర్‌ఎంపి, పిఎంపిలపై జిల్లా వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలి. ఘటనలు జరిగినప్పుడు మాత్రమే కాకుండా జిల్లాలో ఇలా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్‌ఎంపిలు, పిఎంపిలపై తరచూ దాడులు చేస్తూ నిబంధనలు పాటించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి..

నిజానికి ట్రైనింగ్ ఉన్నవాళ్ళు, లేనివాళ్ళు కూడా ప్రథమచికిత్స చేయవచ్చును. ఒక్కొక్కప్పుడు దీనివలన ప్రాణాలను కాపాడవచ్చును. కట్లు కట్టడం, రక్తం పోకుండా ఆపడం, ఊపిరి ఆడడం కష్టంగా ఉన్నప్పుడు కృత్రిమ శ్వాస ఇవ్వడం, ఉన్న గాయాన్ని ఎక్కువవకుండా బాధ నుండి బయటపడడానికి సహాయం చేయాలి.

పెద్దపంజాణి, బైరెడ్డిపల్లిలోని ప్రైవేట్ క్లీనిక్స్‌ను తనిఖీ చేస్తున్న వైద్యాధికారులు

మండలంలోని ఆర్‌ఎంపి చికిత్స నిపుణులు పేరుకు మాత్రమే ప్రాథమిక చికిత్స కేంద్రం పెట్టి ఇష్టారాజ్యంగా ప్రజలకు వైద్యం ఇస్తూ వారి అనారోగ్యాలను ఆసరాగా తీసుకొని వారిని ఆర్థికంగా గుల్ల చేస్తూ వారి రోగాన్ని పెద్దది చేస్తున్నారు. అనుభవం లేదు, అనుమతలు ఉండవు ప్రజలు, చిన్నపిల్లల జీవితాలతో ఆర్‌ఎంపీల విచ్చలవిడిగా యాంటీ బయాటిక్స్, ఐవి ఇంజక్షన్లు, గ్లూకోజ్‌లు ఇచ్చి మండలంలో ఆర్‌ఎంపీల ఇష్టారాజ్యంగా వైద్యం అందిస్తున్నట్లు గుర్తించారు. మండలంలో దాదాపుగా 25 మంది ఆర్‌ఎంపి డాక్టర్లు ప్రతి వీధి, ప్రధాన కూడళ్లలో దర్జాగా ఆసుపత్రులు నిర్వహిస్తున్నారు. పైగా వాటి అనుబంధంగా మెడికల్ షాపులు నిర్వహిస్తూ దోచుకుంటున్నారు. దీంతో బుధవారం మండలంలో స్థానిక ప్రాథమి వైద్య అధికారి మురళి ఆర్‌ఎంపి ప్రథమ చికిత్స కేంద్రంలో తనిఖీ చేశారు. ఆయన తనిఖీలో ఆర్‌ఎంపి చేసే వైద్యంకు మించి చేస్తున్నట్లు గమనించి వారిని హెచ్చరించారు.

ప్రభుత్వ డాక్టర్లుగా పట్టాలు తీసుకొని వైద్యం చేసే డాక్టర్లు కంటే వీరు చేసే హంగామా, హడావిడికి హద్దు అదుపు లేకుండా పోతుంది. ప్రాథమిక చికిత్స వరకే పరిమితం కావాలన్న నిబంధనలను తుంగలో తొక్కి దర్జాగా ఆర్‌ఎంపీ డాక్టర్లు స్టెతస్కోప్ మెడపై వేసుకుని ఎంబీబీఎస్ డాక్టర్లుగా వైద్యం చేయడం, యాంటీ బయాటిక్స్, స్టెరాయిడ్స్ ఇవ్వడం, సీరియస్ కేసుల్లో ఆపరేషన్లతోపాటు, గుట్టుగా అబార్షన్లు, చిన్న చిన్న చికిత్సలు చేస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్రజాఆరోగ్యానికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించినస్థాయిలో ఫలితం లేకుండా పోతుందనేది.. ఎవరు కాదనలేని అక్షర సత్యం. ఇంత జరుగుతున్న వీరిపై వైద్యశాఖకు సంబంధించిన అధికారులు కానీ, మెడికల్ కౌన్సిల్ సభ్యులు కానీ నేటి వరకు తనిఖీలు చేసి వీరిపై చర్యలు తీసుకున్న దాఖలాలు ఎక్కడ అని ప్రజల ప్రశ్నించడమే కాక, వీరిచ్చే మామూళ్ల మత్తులలో వైద్య సిబ్బంది ఉంటున్నారా అని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ మధ్యనే పలమనేరులో ఆర్‌ఎంపి డాక్టర్ ఇంజక్షన్ చేయడం వల్ల ఇంటర్ విద్యార్థి మృతి చెందిన సంఘటన వైద్య ఆరోగ్యశాఖకు తెలీయదా.. ఈ ఆర్‌ఎంపి డాక్టర్లు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న వీరి అగడాలు రోజురోజుకు శృతి మించుతున్నాయి.. చిన్న చిన్న దెబ్బలకు కట్లు కట్టడం, జ్వరం వచ్చిన వాళ్లకు పారాసెట్‌మాల్ టాబ్లెట్లు ఇవ్వడం, ప్రాథమిక చికిత్స వరకే పరిమితం కావాలన్న నిబంధనలను బేఖాతాలు చేసి దర్జాగా వైద్యం చేసేస్తున్నారు. వీరిని అదుపులో పెట్టి హద్దులు దాటిన వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ ఆసుపత్రులతో అందిస్తున్న నాణ్యమైన వైద్యం చేయించుకునేలా ప్రజలతో నమ్మకాన్ని, అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్రజలు అంటున్నారు.

విద్యార్థి మృతికి కారణమైన

ప్రైవేట్ ఆసుపత్రి సీజ్

పలమనేరు: పలమనేరు పట్టణం పాతపేటలో మంగళవారం ఇంటర్ విద్యార్థి తేజకు ఇక్కడి పీఎంపీ వైద్యుడు రాణా ప్రతాప్ వైద్యం చేయడం వలన వైద్యం వికటించి మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో బుధవారం ఉదయం శ్రీనివాస క్లినిక్‌ను మెడికల్ ఆఫీసర్ బుధవారం సీజ్ చేశారు.

బైరెడ్డిపల్లి: మండలంలోని ప్రాథమిక చికిత్స కేంద్రాలను బుధవారం మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర విజయ్ చంద్ర, అరుణ్ కుమార్ తనిఖీ చేశారు. ప్రతి క్లినిక్‌ను పరిశీలించి నిబంధనల మేరకు మాత్రమే చికిత్స అందించాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని, క్లీనిక్‌ను సీజ్ చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో పంచాయతీ కార్యదర్శి సురేష్, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

పలమనేరు: ప్రభుత్వ వైద్యం పడకేసిందని, ప్రజాప్రతినిధులు, జిల్లా వైద్యశాఖ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ఆర్‌ఎంపి వైద్యం వికటించి పలమనేరులో ఇంటర్ విద్యార్థి మరణించాడని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరు ఈశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉండాల్సిన వైద్యులు ప్రైవేట్ హాస్పిటల్స్ కట్టుకుని అధిక మొత్తం ఫీజులు వసూళ్లు చేస్తూ అక్కడే ఉండిపోతున్నారని ఆరోపించారు. దీంతో ప్రజలు ప్రభుత్వ వైద్యంపై నమ్మకంలేక ప్రైవేట్ క్లినిక్స్‌ను, ఆర్‌ఎంపీలను ఆశ్రయిస్తూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఇకనైనా జిల్లా వైద్యశాఖ అధికారులు ఇష్టారాజ్యంగా పుట్టుకొస్తున్న ఆర్‌ఎంపి, పిఎంపిలపై తనిఖీలు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు.

- వర్షాకాలంలోనూ 'భగభగ'లు
- పగలు ఉక్కపోత..రాత్రి నిద్రలేమి..

ప్రజాశక్తి - డక్కిలి

వానాకాలం కొనసాగుతున్నా.. ఎండాకాలం వాతావరణమే కన్పిస్తోంది. కొద్దిరోజులుగా ఉదయం ఎనిమిది గంటలకే ఎండ భగభగమంటోంది. పగటి పూటతోపాటు రాత్రి వేళల్లోనూ తీవ్ర ఉక్కపోత, చెమటతో జనం ఇబ్బందులు పడుతున్నారు. ఫ్యాన్లు వేసినా...వాతావరణం వేడిగా ఉంటోందని, ఏసీల వాడకం తప్పడం లేదని అంటున్నారు. ఫలితంగా కరెంటుకు సైతం డిమాండ్ పెరుగుతోంది. వెంకటగిరి ప్రాంతంలో ఏటా జూన్ నుంచి తొలకరి జల్లులతో వానలు మొదలై నవంబర్ వరకు విస్తారంగా కురిసే వర్షాలతో వాతావరణం చల్లగా ఉంటుంది. ప్రస్తుతం ఇందుకు భిన్నమైన వాతావరణం నెలకొనడంతో వెంకటగిరి పట్టణవాసులతోపాటు పల్లెజనానికి అవస్థలు తప్పడం లేదు. సోమవారం వెంకటగిరి ప్రాంతంలో పగటి ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 36 డిగ్రీలు నమోదయ్యాయి. రాబోవు వారంరోజుల్లో ఇదే పరిస్థితి కొనసాగి ఉష్ణోగ్రతలు 39 డిగ్రీలకు చేరుకునే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. గాలిలో తేమ శాతం పడిపోవడమే.. వాతావరణంలో సంబంధిత మార్పులకు కారణమని నిపుణులు అంటున్నారు. పగలంతా భగభగ ఎండలు, వారంలో రెండు మూడు రోజులు సాయంత్రం వేళల్లో చిరుజల్లులు పడటం నిత్యకృత్యంగా మారింది.

రుతువులకు భిన్నంగా ప్రస్తుతం కార్తెలు మారుతున్నాయి...ఋతు పవనాలు తొంగి చూస్తున్నాయే తప్ప, వర్షాకాలంలో సరైన వర్షాలు లేక పోవడంతో ప్రజలు గ్రీష్మ తాపాన్ని చవి చూస్తున్నారు. ప్రస్తుత వాతావరణం రోహిణీ కార్తెను తలపిస్తోందని ప్రజలు అల్లాడిపోతున్నారు. పగలు అధిక ఉష్ణోగ్రతలతో పాటు విపరీతమైన ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పగలు సంభవించిన ఉష్ణోగ్రతల వల్ల రాత్రి సమయంలో కూడా ఉష్ణోగ్రతలుకొనసాగడం, భవనాలు, గదులు. మంచాలపై ఉండే పరుపులు వేడెక్కి పోవడంతో నిద్ర సరిగా పట్టడం లేదని ప్రజలు వాపోతున్నారు. ప్రస్తుతం ఆశ్లేష కార్తె ముగిసి మఖ కార్తె నడుస్తోంది. వర్షాలు కురవవలసిన సమయంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడం వల్ల ప్రజలు పగటిపూట ఉక్కపోత, రాత్రి పూట నిద్రలేమితో సతమతమవుతున్నారు. మరో పక్క వర్షాల జాడ లేకపోవడంతో పల్లెల్లో వాగులు, వంకలు ఎండిపోయాయి. బావుల్లో నీరు అడుగంటిపోయి సాగు చేసిన పంటలకు సాగునీటి ఇబ్బంది తప్పడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రకృతి పరంగా కార్తిల ప్రకారమైన వర్షాలు కురిసి తమ పంటలు దక్కకపోతాయా అని రైతులు ఆశగా ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు

గ్లోబల్ వార్మింగ్ వల్లే ...

ప్రకృతి సమతుల్యానికి మానవుడు చేస్తున్న తప్పిదాల వల్లే గ్లోబల్ వార్మింగ్ రోజురోజుకీ పెరిగిపోతోందని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకీ పెరిగిపోతుండటం, చెట్లు విపరీతంగా కొట్టేస్తుండటం, తదితర కారణాల వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం వల్ల వర్షాలు కురవటం లేదని శాస్త్రవేత్తలు చెపుతున్నారు.

ఆర్‌బిఐ జాతీయస్థాయి ఆన్‌లైన్ క్విజ్ పోటీల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఆర్‌బిఐ 90వ వార్షికోత్సవ వేడుకల నేపథ్యంలో విద్యార్థులకు ఆర్థికపరమైన అంశాలపై అవగాహన, ఆర్థిక క్రమశిక్షణపై ఆన్‌లైన్ క్విజ్‌ను మూడు దశల్లో నిర్వహిస్తోందని, దీన్ని జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అన్నారు. ఈ మేరకు పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. జాతీయ స్థాయి ప్రథమ బహుమతి 10 లక్షలు, ద్వితీయ బహుమతి 8 లక్షలు, తతీయ బహుమతి 6 లక్షలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయి1వ బహుమతి 2 లక్షలు, 2వ బహుమతి 1.5 లక్షలు, మూడో బహుమతి ఒక లక్ష రూపాయలుగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర స్థాయి ఎంపిక కోసం ఆన్‌లైన్ క్విజ్ నిర్వహణ ఉంటుందని, సెప్టెంబరు1, 1999న లేదా ఆ తర్వాత జన్మించిన (సెప్టెంబర్ 1.2024 నాటికి 25 ఏళ్లలోపు) విద్యార్థులు అర్హులని, జిల్లాలోని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.క్విజ్ పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ కొరకు వెబ్సైట్ చూడాలని సూచించారు.



స్విమ్స్‌లో ఎంబిబిఎస్ అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం

ప్రజాశక్తి - తిరుపతి సిటి

స్విమ్స్ శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ కోర్సులో 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని ఉప కులపతి డాక్టర్ ఆర్‌వి కుమార్ తెలిపారు. నీట్‌లో ర్యాంకులను సాధించాన ఆరుగురు విద్యార్థినులు ప్రవేశం పొందారని తెలిపారు. ఆలిండియా కోటా ద్వారా శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలకు కేటాయించిన 26 సీట్లలో మొత్తం ఆరుగురు విద్యార్థినులు వివిధ కేటగిరుల కింద యం.బి.బి.ఎస్. కోర్సు నందు అడ్మిషన్ పొందారు. న్యూఢిల్లీకి చెందిన ఆధ్యాసింగల్, హర్యానా నుంచి ప్రియాంషు, న్యూఢిల్లీ నుంచి మార్షల్ మంద్రో, నాందేడ్ నుంచి మానస్ గానేవార్, కేరళ రాష్ట్రం నుంచి లివింగ్ జాయ్ ఉన్నారు. తాము ఎలాంటి కోచింగ్‌కు వెళ్లలేదని, ఇంట్లోనే సాధన చేసి, ఎంబిబిఎస్‌లో ఆలిండియా కోటా సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా కళావత్, అసిస్టెంట్ డైరెక్టర్ శశికళ, సూపరింటెండెంట్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

'అమర'లో బొటనవేలు శస్త్ర చికిత్స సక్సెస్

ప్రజాశక్తి - రేణిగుంట

మదనపల్లికి చెందిన చిన్న రెడ్డప్ప (60)కు వత్తిరీత్యా పసుపు తయారీ మిషన్లో ప్రమాదవశాత్తు కుడిచేతి బొటనవేలు తెగిపడింది. హుటాహుటిన అమర హాస్పిటల్‌కు బొటన వేలును ఐస్ ప్యాక్ లో ఉంచి తీసుకొచ్చారు. అనంతరం ఆ వ్యక్తికి పరీక్షలు నిర్వహించి అత్యంత క్లిష్టమైన బొటనవేలు మైక్రోస్కోపీ ద్వారా డాక్టర్ వాసుదేవ రెడ్డి బొటనవేలు శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. బొటనవేలు చికిత్సలో మైక్రోస్కోపీ ద్వారా ఈ శస్త్ర చికిత్స నిర్వహించి, రక్తనాళాలు, కండరాలను ఏర్పరిచి పేషెంట్‌కు తన బొటనవేలును పూరస్థితికి తీసుకొచ్చామని తెలిపారు. అమర హాస్పిటల్ సీఏవో వేణుగోపాల్, మార్కెటింగ్ మేనేజర్ నరసింహారావు, పి ఆర్ ఓ మునినాదం పాల్గొన్నారు

ఆదమరిస్తే... గుంతలోకే....!

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

తిరుపతి-కరకంబాడి మార్గంలోని మంగళం రవాణా శాఖ కూడలి నుండి శెట్టిపల్లి గ్రామం రైల్వేలైన్ వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులు నత్తనడకన సాగుతుండడంతో ఇటుగా ప్రయాణం చేసే వాహనదారులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. పనులు ప్రారంభమై చాలాకాలం అయినా ఇంతవరకు పూర్తి కాకపోవడంపై పలువురు పెదవి విరుస్తున్నారు. టిటిడి నిధులతో ప్రతిపాదించబడ్డ 80 అడుగుల రోడ్డు పనులు ప్రారంభం కావడంతో మంగళంలోని స్థానిక ప్రజలు, శెట్టిపల్లి మార్గం గుండా ప్రయాణించే వాహనదారులు సంతోషం వ్యక్తం చేశారు. 80 అడుగుల ఈ మార్గంలో తెలుగుగంగ పైప్ లైన్, గ్యాస్ పైప్ లైన్ ఉండడంతో గుత్తేదారు లీకేజ్ లను సరి చేసుకుంటూ పనులు ముందుకు సాగించారు. రవాణా శాఖ కూడలి నుంచి శెట్టిపల్లి మార్గం ప్రారంభంలో రోడ్డు వెడల్పులో భాగంగా తవ్వుతున్న సమయంలో గ్యాస్ పైప్ లైన్ బయటపడటపడింది. ఈ మరమ్మత్తును గ్యాస్ పైప్ లైన్ కు సంబంధించిన వారే చేయాలని గత 20 రోజులుగా వెడల్పాటి గుంతగా చేసి విడిచి పెట్టేసారు. తెలుగు గంగ పైప్ లైన్ లీకేజీ, వర్షపు నీరు చేరడంతో ఈ గుంత ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ఈ గుంతలో పడి ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని స్థానికులు వాపోతున్నారు. వెంటనే గుత్తేదారు, గ్యాస్ పైప్ లైన్ నిర్వాహక సిబ్బంది స్పందించి మరమ్మతులు చేయాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

నీరు చేరి ప్రమాదకరంగా మారిన గుంత

చవితి వేడుకల్లో రికార్డు డ్యాన్సులు పెట్టరాదు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతిలో జరిగే వినాయక చవితి పండుగ సామూహిక నిమజ్జనం మహోత్సవంలో రికార్డు డ్యాన్సులు, సినిమా పాటలను నిషేధిస్తూ భక్తి పూరితమైన వాతావరణంలో ఆధ్యాత్మిక చింతనతో ఉల్లాసంగా వేడుకగా అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అందరూ సహకరించాలని తిరుపతి వరసిద్ధి వినాయక మహోత్సవ కమిటీ పిలుపునిచ్చింది. మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో రానున్న రోజుల్లో చేయాల్సిన పనులపై ఏర్పాట్లు గురించి పర్యావరణహితమైన పండుగగా వినాయక చవితి ద్వారా హిందువుల ఐక్యతను చాటాలని, అశ్లీలమైన నత్యాలు, రికార్డు డ్యాన్సులు చేసే విధంగా ప్రోత్సహించే వారిని దూరంగా పెట్టాలని, ఆదర్శవంతమైన పండుగలా జరుపుకోవాలని, అన్యులను దూరంగా ఉంచాలన్నారు. ఈ నెల 31న కమిటీ కేంద్ర కార్యాలయాన్ని స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో ప్రారంభించుకోనున్నట్లు తెలిపారు. వినాయక సాగర్ మధ్యలో భారీ గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించడమే లక్ష్యంగా రానున్న రోజుల్లో అందరూ కలిసి కషి చేయాలని తీర్మానించుకున్నారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, గౌరవ సభ్యులు మాంగాటి గోపాల్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి , ఊకా విజయ్ కుమార్ పాల్గొన్నారు.

టిటిడి ఉద్యోగులకు తిరుపతిలోనే స్థలాలివ్వాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతి అలిపిరి సమీపంలోని దేవలోక్‌కు కేటాయించిన 150 ఎకరాలను రద్దు చేసి, ఆ స్థలంలో టిటిడి ఉద్యోగులు అందరికీ ఇళ్లస్థలాలు ఇవ్వాలని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ అన్నారు. టిటిడిలో 100 కోట్ల ముడుపుల నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. తిరుపతిలో జరిగిన నిరసన కార్యక్రమంలో చింతామోహన్ మాట్లాడుతూ డిప్యుటేషన్ విధానాలకు టిటిడిలో స్వస్తి పలకాలని, ఉద్యోగులకే ప్రమోషన్లు ఇచ్చి, మంచి పోస్టులు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ప్రతి మంగళవారం ఉచిత ప్రత్యేక ప్రవేశ దర్శనాన్ని పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవి, గోపి గౌడ్, శాంతి యాదవ్, తేజోవతి పాల్గొన్నారు.

రేపు ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఉద్యోగమేళా

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జేకేసీ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీ గురువారం ఉదయం 10గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీలత తెలిపారు. అపోలో ఫార్మసీ, ట్రైనీ కెమిస్ట్ శ్రీకాళహస్తి, సూళ్లూరుపేటలో పని చేయడానికి పురుష అభ్యర్థులకు ఇంటర్వ్యూలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఇక యంగ్ ఇండియా తిరుపతి బ్రాంచ్ లో పని చేయడానికి 28ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న స్త్రీ, పురుషులకు ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. ఇక రేణిగుంట టీసీఎల్ పరిశ్రమలో పని చేయడానికి 21-32 మధ్య వయసు గల వారికి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు శ్రీలత తెలిపారు. మరిన్ని వివరాలకు 9440502338, 9985020936 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.

విద్యా సామగ్రి వితరణ

విద్యా సామగ్రిని అందిస్తున్న ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని తూగుండ్రం ఉన్నత పాఠశాలలో చిత్తూరుకు చెందిన దాత అమృత భారతి ఫౌండేషన్ చైర్మన్ ప్రకాష్ రెడ్డి విద్యార్థులకు విద్యా సామగ్రిని వితరణ ఇచ్చారు. మంగళవారం పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి విలువలు పరిరక్షించుకోవడానికి విద్యార్థి దశనుండి కృషి చేయాలని కోరారు. శతావధాని ఆముదాల మురళి మాట్లాడుతూ తెలుగు భాష యొక్క ఔన్నత్యాన్ని, తెలుగు పద్యాన్ని సంబంధించి పిల్లలకు కూలంకుషంగా వివరించి తదనుగుణంగా పద్యాలను కంఠస్థం చేసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం రాజేంద్రనాయుడు, విద్యా కమిటీ చైర్మన్ సుధాకర్ శెట్టి, పూర్వ విద్యార్థి, చిత్తూరు వీఆర్వో ఆముదాల పద్మనాభం, ఫౌండేషన్ కోఆర్డినేటర్ లోకేష్, విద్యార్థులు, టీచర్లు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు కృషి

- యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- మండల మీట్‌లో ఎమ్మెల్యే డాక్టర్ థామస్ వ్యాఖ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్

ప్రజాశక్తి-కార్వేటినగరం: జీడీ నెల్లూరు నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. మంగళవారం కార్వేటినగరం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిపి లత అధ్యక్షతన జరిగింది. సమావేశానికి విచ్చేసిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్ మాట్లాడుతూ మండలాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కృషి చేయాలన్నారు. పెండింగ్ బిల్లులు ఉంటే వినతి రూపంలో ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జూలై 15న జరిగిన ప్రజా వేదికలో 800అర్జీలలో 75శాతం భూకబ్జాలపైనే ఫిర్యాదులు అందాయని సభలో వివరించారు. వాటిని వేగవంతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కృష్ణాపురం రిజర్వాయర్లో గతంలో కనీసం జైకా నిధులు రూ.30కోట్లతో మంజూరు చేస్తే అందులో సగం పనులు మాత్రమే కాంట్రాక్ట్ చేశారని మిగిలిన పనులు పూర్తి అయ్యేలా చేయాలని ఏఈ నాయక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపడతామని ఎమ్మెల్యే చెప్పారు. మండలానికి నాలుగు కోట్ల 70లక్షల రూపాయలు వివిధ పనుల కోసం మంజూరు చేయడం జరిగిందన్నారు. అందరూ కలిసి మండల అభివృద్ధికి పని చేయాలని ఎమ్మెల్యే కోరారు. విద్యుత్ ఏఈ రియాజ్ పైన సర్పంచులు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేయగా ఇకమీద రైతులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బిల్లుదనకు రోడ్డు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ ధనంజయ వర్మ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అల్లుగుంటలో వెంటనే శ్మశానకు దారి ఏర్పాటు చేసి రాళ్లు నాటాలని తహశీల్దారును ఆదేశించారు. ఎంపిపి లత మాట్లాడుతూ మండల శాఖ అధికారులు మండల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. లక్ష్మీపతి మాట్లాడుతూ కూలీలందరికీ ఉపాధి హామీ ద్వారా వందరోజుల పనిని కల్పించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ భగవతి, ఏడి నాగరాజు, ఎంఈఓ విజయ్ కుమార్, ఏవో హేమలత, డాక్టర్ గోపీనాథ్, భువనేశ్వరి, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

విద్యుదాఘాతంతో కార్మికుడు మృతి

మృతుడు గణపతి

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: ఇంటికి పెయింటింగ్ వేస్తుండగా ఓ కార్మికుడు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన సంఘటన మండలంలోని తగ్గువారిపల్లి ఇందిరమ్మ కాలనీలో వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని కీరమంద పంచాయతీ కామాక్షిపురంకి చెందిన గణపతి(40) పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగించేవారు. మంగళవారం యథావిధిగా తగ్గువారిపల్లి ఇందిరమ్మ కాలనీలో ఓ ఇంటికి పెయింట్ వేసే పనిలో ఉన్నారు. అక్కడ డిష్‌వైరు, విద్యుత్ వైరుకు ప్రమాదవశాత్తు తగిలి విద్యుత్ షాక్‌కు గురైయ్యాడు. గుర్తించిన తోటి కార్మికులు గణపతిని హుటాహుటిన బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతను అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

టపాకాయలు సీజ్

ప్రజాశక్తి-ఎస్‌ఆర్ పురం: మండలంలోని ములూరు గ్రామంలో దామోదర్ రెడ్డి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన టపాకాయలును ఎస్‌ఐ సుమన్, కార్వేటినగరం సిఐ హనుమంతప్ప సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. మండలంలో అక్రమంగా నాటు సారా, తమిళనాడు బియ్యం, కలప, ఇసుక, గ్రావెల్, వంటివి అక్రమంగా తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే దామోదర్ రెడ్డి ఇంట్లో జ్ఞానేందర్ రెడ్డికి సంబంధించిన సుమారు 7లక్షల 60వేల 748రూపాయలు విలువచేసే టపాసులను సీజ్ చేశామని వివరించారు. జ్ఞానేంద్ర రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

ప్రజాశక్తి-ఎస్‌ఆర్ పురం: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు ఎస్‌ఐ సుమన్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం జీడీ నెల్లూరు మండలం ముక్కల్తూరు గ్రామం పరిధిలో నీవా నది నుంచి ఎటువంటి పర్మిట్లు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. ట్రాక్టర్ ద్వారా ఎస్ఆర్ పురం మండలానికి తీసుకువస్తుండగా కొత్తపల్లి మిట్ట వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఇసుక ట్రాక్టర్ సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించామని ఎస్ఐ వివరించారు. ఆ ట్రాక్టర్లకు ఎస్ఆర్ పురం తహశీల్దార్ అమర్నాథ్ రూ.8వేల ఫైన్ వేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుమన్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా అక్రమంగా ఇసుక, గ్రావెల్ వంటివి తరలిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జీపును ఢీకొన్న లారీ

- 14మందికి గాయాలు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: పర్యాటకులు ప్రయాణిస్తున్న జీపును లారీ ఢీకొన్న సంఘటనలో 14మంది గాయాలపాలైయ్యారు. వివరాలు.. బంగారుపాళ్యం మండల మొగిలి ఘాట్ రోడ్డులో ప్రమాదం జరిగింది. అనంతపురం జిల్లా రాప్తాడుకు చెందిన 14మంది జీపులో కాణిపాక వినాయకుని దర్శనాన్ని వస్తున్నారు. మొగిలి ఘాట్ రోడ్డు చేరుకొనే సరికి పలమనేరు నుంచి చిత్తూరు వెళుతున్న ఈచర్ లారీ జీపును ఢీకొంది. ప్రమాదంలో 14మంది గాయాలపాలైయ్యారు. కాగా స్థానికులు వారిని బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వీఆర్ఏల కమిటీ ఎన్నిక

ఎంపికైన విఆర్ఏల మండల కమిటి సభ్యులు

ప్రజాశక్తి-పూతలపట్టు: మండల రెవెన్యూ శాఖకు సంబంధించిన వీఆర్ఏల కమిటీ ఎంపికలు మంగళవారం జరిగింది. అధ్యక్షులుగా దేవరాజులు, ఉపాధ్యక్షులుగా వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా రాజేష్, కోశాధికారిగా ఢిల్లీ జా, మాధవి, కార్యదర్శులుగా నరేష్, సుబ్రహ్మణ్యంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు.

1న పాలేటమ్మ జాతర

ప్రజాశక్తి-సోమల: మండలంలోని నెల్లిమంద పాలేటి అమ్మవారి జాతర 1, 2తేదీలలో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇది వరకు ఈ ఏడాది ఓ వర్గం వారు జాతరను నిర్వహించగా ఇప్పుడు మరొక వర్గం వారు జాతరను నిర్వహించేందుకు తేదీలను ఖరారు చేశారు. కాగా అమ్మవారిని ఆలయం వెలుపలకు తీసుకువచ్చి నెల్లిమంద సోమల పంచాయతీల పరిధిలోని పలు గ్రామాలలో అమ్మవారిని ఊరేగిస్తారు. వారం రోజుల పాటు అమ్మవారు పూజలు అందుకొని 1న రాత్రి, రెండవ తేదీ పగలు జాతర జరగనుంది. అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

అధైర్యపడొద్దు.!

- చిరు వ్యాపారులకు ఎమ్మెల్సీ భరోసా

చిరు వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్

ప్రజాశక్తి-కుప్పం టౌన్: పట్టణంలో రోడ్డు ప్రక్కన వ్యాపారాలు చేసుకునే చిరు వ్యాపారులు అధైర్యపడొద్దని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ భరోసా ఇచ్చారు. మంగళవారం ఆయన పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ ఎదురుగా రోడ్డు ప్రక్కన వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై స్పందించిన ఎమ్మెల్సీ పట్టణ అభివృద్ధి చర్యలలో భాగంగా చిరు వ్యాపారులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం నిజమేనని, వాటిని వెంటనే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయమై సంతోషించిన చిరు వ్యాపారులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యాభివృద్ధికి దాతల సాయం అభినందనీయం

కళాశాలకు దాత అందించిన కంప్యూటర్లు

దాత ధశరథరెడ్డి

ప్రజాశక్తి-కార్వేటినగరం: విద్యాభివృద్ధికి స్వచ్చంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని ఆర్‌కెఎస్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పీ.స్వరూప అన్నారు. మంగళవారం వీ.కోటకు చెందిన అమ్మాక్ట్ సహకార సేవా సంస్థ సీఈవో ధశరథ రెడ్డి రూ.2.50లక్షలు విలువ జేసే 10కంప్యూటర్లను వితరణగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించేందుకు కంప్యూటర్లు ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యాభివృద్ధి పట్ల అభిమానం కలిగిన దాతలు ఉండటం పేద విద్యార్థులకు ఒక వరమన్నారు. కార్యక్రమంలో కళాశాల ఆద్యాపకులు, విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

తహశీల్దార్ చొరవ.. టవర్ ఏర్పాటుకు చర్యలు

సెల్ టవర్ వద్ద పరిశీలిస్తున్న తహశీల్దార్

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటుకు సంబంధించి అడ్డంకులను తహశీల్దార్ బాబు రాజేంద్ర ప్రసాద్ చొరవతో పరిష్కారమైంది. మండలంలోని టేకుమందలో సెల్ టవర్ ఏర్పాటుకు ప్రభుత్వం మంజూరు చేసిన స్థలంలో రైతు అడ్డు తెలిపారు. దీంతో టవర్ నిర్మాణ పనులు ఆగిపోయాయి. మంగళవారం తహశీల్దార్ టేకుమందకు చేరుకొని స్థలాన్ని పరిశీలించారు. స్థానిక రైతుకు నచ్చజెప్పి టవర్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. టవర్ ఏర్పాటు వల్ల ఆ ప్రాంతంలో కలిగే సౌకర్యాన్ని వివరించి ఒప్పించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ లావణ్య, విఆర్వో రాజకుమార్, బిఎస్ఎన్ఎల్ అధికారి చంద్రహాసన్, గ్రామస్తులు అమరేంద్ర గౌడు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

ప్రజాశక్తి-సోమల: మండల కేంద్రం, ఇరికిపెంట పంచాయతీ మేటి మంద గ్రామంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులు సుధాకర్ కుమార్, మేనక ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. మురుగునీటి కాలువలలోని చెత్తాచెదారాన్ని తొలగించి గ్రామంలో మిలాథిన్ ద్రావణాన్ని పిచికారి చేశారు. మేటి మంద గ్రామంలో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టి గ్రామంలోని నీరు సరఫరా చేసే ట్యాంకులను బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేసి ఆపై ట్యాంకులు నింపి గ్రామస్తులకు తాగునీటిని సరఫరా చేశారు. కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై శ్రీలంక రైతుల అధ్యయనం

అధ్యయనం చేస్తున్న శ్రీలంక రైతులు

ప్రజాశక్తి-శాంతిపురం: మండలంలోని అబకలదొడ్డి పంచాయతీ జంగాలపల్లి గ్రామంలో రైతు సత్యనారాయణ పొలంలో చేస్తున్న, సమీకృత వ్యవసాయ పంటలను మంగళవారం శ్రీలంక నుంచి వచ్చిన రైతులు పరిశీలించారు. మామిడి తోటలో వేసుకున్న 18రకాల పిఎండిఎస్ మోడల్, మునగ తోటలో వేసుకున్న అంతర పంటలు వేరుశనగ, ఆకుకూరలు, కూరగాయలు, వరి మడిలో కాలిబాటలు పద్ధతులు ఇంటి ఆవరణలో 365 రోజుల పెరటి తోటను పరిశీలించారు. ఎరువులు ఘన, ద్రవ జీవామృతం, కషాయాలు తయారు చేసి, ఉపయోగించడం రైతు సత్యనారాయణ వివరించారు. చిత్తూరు జిల్లాలో సాగుతున్న ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అధ్యయనం చేసిన అక్కడి రైతులు ఇది ఖర్చు తక్కువ అని స్పష్టం చేశారు. ప్రకృతి వ్యవసాయం వల్ల ఆరోగ్యంతో పాటు భూసారం కూడా పెరుగుతుందని తెలిపారు. తాము కూడా ఈ వ్యవసాయం చేస్తామని శ్రీలంక రైతులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ వాసు, సీనియర్ లీడ్ చంద్రశేఖర్, సీనియర్ కన్సల్టెంట్ సురేందర్ రెడ్డి, డాక్టర్ పుష్ప, ఎన్ఎఫ్ఏ గురుప్రసాద్, ఎన్ఎఫ్ఎంటి షఫీ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి జాతరలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని పాతపాల్యం దళితవాడలో కాలి అమ్మ జాతర వేడుకలు వైభవంగా నిర్వహించారు. మంగళవారం గ్రామస్తులు ఉదయం ఇంటింటి నుంచి గ్రామ వీధుల్లో పలకల వాయిద్యాల నడుమ మహిళలు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ థామస్ ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నరు.కార్యక్రమంలో కృష్ణమ నాయుడు, స్వామిదాస్, దేవసుందరం, వెంకటేష్, జ్యోతి యాదవ్, కోదండ రెడ్డి, నియాజ్ అలీ, లోకనాథ్ యాదవ్, రవి, దినేష్, సుధాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కోలాహలంగా ఉట్లోత్సవం

ఉట్టి కొడుతున్న యువకులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాల స్వామి ఆలయం వద్ద శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా మంగళవారం ఉట్లోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉభయ దేవేరులతో పాటు స్వామివారిని పట్టువస్త్రాలు, సుగంధ భరిత పుష్పాలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా ఆలంకరించారు. అలాగే యాదవ కులస్తులచే ఉట్లోత్సవాలు నిర్వహించారు. ఈ ఉత్సవాన్ని తిలకించడానికి చుట్టుప్రక్కల గ్రామస్తులు, కార్వేటినగరం నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉట్లోత్సవం సందర్భంగా రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలుడు మంగళవారం గ్రామ వీధుల్లో వైభవంగా ఊరేగారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో పార్థసారధి, సూపరింటెండెంట్ సోమశేఖర్, ఆలయ అధికారి సురేష్‌కుమార్, షారాబ్ సురేష్ బాబు, టీటీడీ సిబ్బంది, భక్తులు పలువురు పాల్గొన్నారు.

దాసర్లపల్లిలో తాగునీటి కష్టాలు

ప్రజాశక్తి-బైరెడ్డిపలి: మండలంలోని కంభంపల్లి పంచాయతీ దాసార్లపల్లి ఎస్సీ కాలనీలో తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గ్రామ బోరు మోటర్లు లో వోల్టేజీ కారణంగా కాలిపోయాయి. వాటి మరమ్మతులు చేపట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఫలితంగా ఆ గ్రామానికి నీటి సమస్య ఏర్పడింది. కనీస అవసరాలకు వ్యవసాయ బోర్ల వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తోందని అక్కడి గ్రామస్తులంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులకు సమస్యను వివరించినా పట్టించుకోలేదని వాపోయారు. ఇకనైనా మరమ్మతులకు గురైన బోరును బాగు చేయించి నీటి సమస్య తీర్చాలని వారు కోరుకుంటున్నారు. పంచాయతీ కార్యదర్శి సురేష్‌ను వివరణ కోరగా మోటారుకు త్వరలో మరమ్మతు చేసి నీటి సమస్యల పరిష్కరిస్తామని తెలిపారు.

మానసికోల్లాసానికి క్రీడలు అవసరం

వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-కార్వేటినగరం: మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని మండలంలోని డిఎం పురం పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం సరస్వతి అన్నారు. గురువారరం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణంలో విద్యార్థులకు క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం సరస్వతి మాట్లాడుతూ మంగళవారం పాఠశాలలో కబడ్డీ, వాలీబాల్, మ్యూజికల్ చైర్స్, త్రోబాల్, హ్యాండ్ బాల్, ఖోఖో పాటీలను నిర్వహించామన్నారు. గురువారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు వివరించారు. పాఠశాల విద్యా కమిటి చైర్మన్ త్యాగరాజు మధ్యాహ్న విందు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, హరిత, మాలతి, సుమతి, సుబ్రమణ్యం రెడ్డి, చిన్నయ్య శెట్టి, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

'హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి'

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని, వారి సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం చిత్తూరు కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం వరకు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, జిల్లా కన్వీనర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్స్‌లో మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కనీసం విద్యార్థులకు మరుగుదొడ్లు, స్నానపు గదులు లేని పరిస్థితి నెలకొందని అసహనం వ్యక్తం చేశారు. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 100కు పైగా హాస్టల్స్ ఉంటే దాదాపు 70శాతం హాస్టల్లో పాతబడిన, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న భవనాలు ఉన్నాయని తెలిపారు. తక్షణమే విద్యార్థుల ప్రాణాలు దృష్టిలో పెట్టుకొని హాస్టల్ విద్యార్థులకు నూతన భవనాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. హాస్టల్స్‌లో పనిచేస్తున్న ట్యూటర్లకు గత సంవత్సరం నుంచి జీతాలు అందలేదని తక్షణమే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

రైతులకు అందుబాటులో మామిడి, కొబ్బరి మొక్కలు

ప్రజాశక్తి-సోమల: మండలంలోని రైతులకు అవసరమైన మామిడి మొక్కలు కొబ్బరి మొక్కలు శ్రీకాళహస్తి ఉద్యాన క్షేత్రంలో అందుబాటులో ఉన్నాయని ఉద్యాన శాఖ అధికారులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మామిడిలో బేనీషా, మల్లిక, బెంగ్లోరా, పునాస రకాలు అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులు ఉద్యాన అధికారి 7995086968, ఎంపీఈవో 9100411321 ఫోన్ నెంబర్లకు ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల లోపు కాల్ చేసి మరిన్ని వివరాలు తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పద్మావతి జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని ఇస్కాన్ నిర్వహించిన వివిధ పోటీల్లో శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు 16 మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. గెలుపొందిన వారిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి భువనేశ్వరి దేవి అభినందించారు. వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం, చర్చాగోష్టి విజేతలు పి భారతి, కే కావ్య, బి సాయి మహిత, కే భువనేశ్వరి, వి భవిత, లావణ్య, ఎస్ అక్షయ, పి వంశిక, ఆర్ తనూజ, ఆర్ చందు, వి పావని, జీ మానస, బి మౌనిష, ఎం మాయశ్రీ, కే మోహిత, ఏం హరిత, ఎం సంజన, టి మునిసరితలు ప్రతిభను చాటారు. ఈ అభినందన కార్యక్రమంలో సంస్కృత అధ్యాపకులు భవాని ప్రసాద్, హాస్టల్ వార్డెన్ డాక్టరు స్నేహలత పా ల్గొన్నారు.

విద్యుత్ స్తంభానికి మరమ్మతులు

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ : పట్టణంలో స్వామి వీధిలో ఓ విద్యుత్ స్తంభం హఠాత్తుగా విరిగి వాలిపోయింది. ఆ సమయంలో అక్కడ జన సంచారం లేకపోవడంతో ఎవరికీ ఎలాంటి హాని సంభవించలేదు. దీనిపై 'నిబంధనలు నిల్.. ' కూలిన విద్యుత్ స్తంభం అనే శీర్షికన 'ప్రజాశక్తి'లో సోమవారం ప్రచురితమైన వార్తకు విద్యుత్ అధికారులు సకాలంలో స్పందించి యుద్ధ ప్రాతి పదికపై విద్యుత్ స్తంభాన్ని నిలబెట్టి, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్ సరఫరా చేశారు. దీంతో సకాలంలో అధికారులు స్పందించడంతో ఆ కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

ఎలాంటి తప్పిదాలూ లేకుండా చూడాలి

పొదుపు సంఘాల ఇసి సభ్యులకు ఎంపిపి సూచన

మాట్లాడుతున్న ఎంపిపి మునివేలమ్మ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పొదుపు సంఘాల్లో ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తగా పరిశీలించాలని ఎంపిపి మునివేలమ్మ ఈసి సభ్యులకు సూచించారు. మంగళవారం పుత్తూరు మండలం, వైఎంఎస్, జనరల్ ఎంఎస్ సర్వసభ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని 26 సంఘాల ఈసీ సభ్యులు 69 మంది హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఏపీ ఎంసిసిలు హాజరయ్యారు. ఎంపిపి మునివేలమ్మ మాట్లాడుతూ సంఘాల్ని జాగ్రత్తగా చూసుకోవాలని, గతంలో చోటుచేసుకున్న తప్పిదాలు పునరావృతం కాకుండా చూసుకో వాలన్నారు. అందరికీ అవగాహన కలిగి వుండాలని, ప్రతి సభ్యురాలు నష్ట పోకుండా అభివృద్ధికి కృషిచేస్తూ సంఘాల్ని బలోపేతం చేసుకోవాలన్నారు. బ్యాంకుల ద్వారా, స్త్రీ నిధి, సీఐఎస్‌ల ద్వారా తీసుకున్న రుణాలను జీవనోపాధి అభివృద్ధికి ఖర్చు చేసి ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఏపీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలను గుర్తించి ఇంకా సంఘాల్లో చేరని వాళ్లను అవగాహన కల్పించి సంఘాల్లో చేర్పించాలని సూచించారు. ప్రతి వివో లీడర్లు లావాదేవీలపై నిఘా వుంచాలని ఎక్కడా తప్పులు లేకుండా చూసుకోవాలన్నారు. ఈ సమావేశంలో కొత్తగా ఏంఎంఎస్‌కు అధ్యక్షురాలిగా, టి శకుంతలమ్మ, కార్యదర్శిగా, రాజేశ్వరి, కోశాధికారిగా ఆమ్ములును ఎన్నుకున్నారు. వైఎంఎస్ కు లీడర్స్‌గా వై హేమ, అధ్యక్షురాలు, చిట్టెమ్మ కార్యదర్శిగా, శాంతి కోశాధికారిగా ఎన్నుకున్నారు.

బాల్య వివాహాల అనర్థాలపై అవగాహన

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సిడిపివో

ప్రజాశక్తి - పిచ్చాటూరు: ఐసిడిఎస్ పిచ్చాటూరు ప్రాజెక్ట్ సిడిపిఓ పిజెడి శోభారాణి ఆధ్వర్యంలో పులికొండ్రం హైస్కూలులో బాల్య వివాహాల అనర్థాలపై మంగళవారం అవగాహన కల్పించారు. బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలను వివరించారు. అమ్మాయిలకు భద్రత, రుతుక్రమంపై అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, ప్రతి రోజూ పౌష్టికాహారం తీసుకోవాలని వివరించారు. విద్యపై దృష్టిపెట్టి చదువు కుని పదో క్లాస్‌తో ఆపకుండా ఉన్నత చదువులు చదువుకుని 21 సంవత్స రాలు తర్వాతే వివా హం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈశ్వర్, సూపరు వైజరు టి మారియమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎన్ పద్మావతి, జిశాంతి, బాలికలు ఉపాధ్యాయినులు పాల్గొ న్నారు.

ఎమ్మెల్యేకు ముక్కంటి ప్రసాదాలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌కు మంగళవారం తొట్టంబేడు టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు ఆధ్వర్యంలో శ్రీకాళహస్తీశ్వరస్వామి తీర్థ ప్రసాదాలు అందించారు. గూడూరులో పాశిం సునీల్ కుమార్‌ను గాలి మురళీనాయుడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో గూడూరు రూరల్ పార్టీ అధ్యక్షులు వెంకటరామరాజు, కిసాన్ మోర్చ నాయకుడు గాలి ప్రకాష్ నాయుడు, తొట్టంబేడు బీజేపీ మండల అధ్యక్షులు వేడాం కృష్ణయ్య, జనసేన ఉపాధ్యక్షులు యన్నం విజయ్ భాస్కర్ పాల్గొన్నారు.

వైసిపి నాయకులతో నేదురుమల్లి భేటీ

ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరిలోని నేదురుమల్లి బంగ్లాలో మంగళవారం తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన నాయకులతో భేటీ అయ్యారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి అనుసరించాల్సిన వ్యూహం , ప్రతిపక్ష టిడిపి నుంచి స్థానికంగా వైసిపి నాయకులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఈ సందర్భంగా చర్చించారు. నేదురుమల్లితో భేటీ అయిన వారిలో దక్కిలి మండల వైసిపి జెసిఎస్ కన్వీనర్ చింతల శ్రీనివాసులు రెడ్డి, సదారెడ్డి , కందాటి రాజారెడ్డి, వెంకటగిరి రూరల్ మండలం వైసిపి కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, ప్రభాకర్ బాబు , రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

'డ్రగ్స్ ఫ్రీ ఇండియా' పోస్టర్ల ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌వియు విసి అప్పారావు, వర్సిటీ అధికారులు

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ బ్యూరో ఆధ్వర్యంలో వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు, సిడిసి డీన్, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపల్స్ చేతుల మీదుగా 'డ్రగ్స్ ఫ్రీ ఇండియా' పోస్టర్ ను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల ప్రకారం విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాలలో డ్రగ్స్, మద్యపానం, ధూమపానం వంటి వాటిపై అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహించాలని కోరారు. వాటిని తీసుకున్న వారిపై మానసిక శారీరక అనారోగ్యాలతో పాటు డ్రగ్స్ తీసుకున్న వారి అసహజ ప్రవర్తనలు సమాజంపై కోలుకోని తీవ్రమైన ప్రభావాలు చూపుతున్నాయన్నారు. దీనిపై వర్సిటీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్స్, యాజమాన్యాలు 29న వక్తృత్వ పోటీలు, 30న క్విజ్, 31 న ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిడిసి డీన్ ఆచార్య చంద్రాయుడు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆచార్య దామోదరం, అసిస్టెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ హరికృష్ణ, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

నాటు సారా తయారీపై మెరుపు దాడులు

ప్రజాశక్తి- యర్రావారిపాలెం: పోలీసులకు అందిన రహస్య సమాచారం మేరకు మండలంలోని నెరబైలు గ్రామ పంచాయతీ బుజ్జేపల్లి గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో మంగళవారం నాటు సారా తయారీ కేంద్రాలపై ఎస్ఐ ఎర్రుస్వామి తన సిబ్బందితో కలిసి మెరుపు దాడులు చేశారు. ఈ దాడిలో 400 లీటర్ల నాటు సారా ఊట కలిగిన డ్రమ్ములను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేశామని తెలిపారు. మండలంలో ఎవరైనా అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా నాటు సారా తయారు చేసినా అమ్మినా పోలీసులకు సమాచారం అందించి నాటుసారా అరికట్టేందుకు సహకరించాలని కోరారు.

PUBLIC NOTICE

I UDAYALAKSHMI BAI C, D/o C.Mohan Rao, Virupakshapuram Village, Baireddipalli Mandal, Chittoor Dt., is also shortly called with the name of C.UDAYA LAKSHMI. The said name is mentioned in my F.D. Receipt No.73692006804 took by my father at Kotak Mahindra Bank, Palamaner (previously called ING Vysya Bank, Palamaner Branch)

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
44వ వార్షికోత్సవ
ఎడిటివిటీ ఫీచర్ - తిరుపతి రూరల్
ప్రత్యేక సంచిక
8 పేజీలు ఆగస్టు 2024

శైవక్షేత్రం..మొగిలీశ్వరాలయం..!

ప్రజాశక్తి- బంగారుపాల్యం



శైవ క్షేత్రాల్లో మొగిలీశ్వరాలయం ఒకటి. చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం పలమనేరు మధ్యలో మొగిలి గ్రామంలో స్వయంభుగా వెలసియున్న శ్రీకామాక్షి సమేత మొగిలిశ్వర స్వామి ఆలయం పురాతన ఆలయంలో ఒకటి. ఆలయానికి అనుసంధానంగా త్రిశూలతీర్థము, మిర్యాల వర్తకల కథలు, దేవరకొండ, విభూది కొండ, సిద్ధి పొందిన తాత నారాయణ దాసు కథలు ఉన్నాయి. శివాలయానికి దక్షిణ భాగంలో గల కోనేరుకు త్రిశూల తీర్థమని పేరు ఉంది. ఈ పుష్కరణకి పావన తీర్థం, పంచ బుగ్గల తీర్థం పంచలింగాల తీర్థాలను పేర్లతో ప్రకతి సిద్ధమైన నీటితో కోనేరుకు మొగిలేరు బుగ్గ దేవరకొండ పాయ కనికలగట్ట చిత్రావతి బుగ్గ పాయల ద్వారా నీరు కోనేరుకు చేరుతుంది. ద్వాపర యుగంలో ఏర్పడిన కరువుకు ప్రజలు కష్ణుని ప్రార్ధించగా కష్ణుడు మొగిలీశ్వర స్వామిని ప్రార్ధించారు. మొగిలీశ్వర స్వామి ప్రత్యక్షం కాగా త్రిశూలంతో పొడవుగా అచ్చుట అంతరహేయంగా ఉన్న సరస్వతీ నది బుగ్లె పైకి పొంగి ఈ పుష్కరిని ఏర్పడిందని ఇతిహాసం. అదేవిధంగా మొగలికి ఐదు కిలోమీటర్ల దూరంలో గల కౌండిన్య అరణ్యంలో ఉన్న దేవరకొండ పూర్వం శివపార్వతులు కళ్యాణం కైలాసంలో జరుపుతుండగా చూడడానికి సమస్త దేవతలు అక్కడికి చేరారు. ఆ భారంతో భూమి కంపించ సాగింది. ఆ ఉపద్రవాలను ఆపుటకు పరమేశ్వరుడు ఆగస్తున్ని పంపాడు. ఆయన దక్షిణ పదం తిరుగుతూ దేవరకొండకు రాగా భూమి కంపించుట ఆగిందట. పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం నిర్వీర్యంగా పూర్తయింది. వివాహం చూడలేకపోతున్నానని దుఖించడం చూసిన శివపార్వతులు కొండపై ప్రత్యక్షమయ్యారంట. అది మొదలు ఈ కొండపై వెలసి ఉన్నారని ప్రతి కార్తీక పౌర్ణమి మొగిలిని దర్శించి విభూది రుద్రాక్షలు ధరించి కొండపై దీపం పెట్టి ఇచ్చుట శివుని ఆరాధించిన వారికి సకల సౌకర్యం కలుగునని భక్తుల నమ్మకం. విబూదికొండ పూర్వం దేవతలందరూ కలిసి పౌద్రాకం యాగం చేశారట. ఆ యాగం కొన్ని సంవత్సరాలు జరిగింది. ఈ యజ్ఞమున వేల్చిన ద్రవంతో ఏర్పడిన బూడిద ఒక కొండైంది. ఈ రాసినే విభూది కొండ అంటారు. ఆనాటి నుండి నేటి వరకు శివపూజకు అర్చకులు ఆ విభూదిని వినియోగిస్తున్నారు.

మిరియాలు వర్తకుల కథలు

పూర్వం మొగిలి మజిలీగా ఉండేది. తమిళనాడు నుండి మిర్యాల వ్యాపారం చేసే వర్తకులు, గ్రామాలు తిరుగుతూ మొగిలిలో రాత్రి విడిది చేసేవారు. ఒక రోజు మొగిలీశ్వరుడు వారిని పరీక్షించేందుకు తనకు తలనొప్పిగా ఉంది. మిరియాలు కొన్ని ఇచ్చి తలనొప్పి పట్టు వేసుకుంటామని వారిని అడగగా వారు అయ్యో ఇది మిరియాలు కావు జొన్నలు అని స్వామివారికి అబద్ధం చెప్పారు. తరువాత కర్నూలు చేరి ఆచంట మిర్యాలను అమ్మడానికి మూటలను విప్పగా అవి జొన్నలుగా ఉన్న స్థానికులు వ్యాపారులపై కోపగించుకున్నారు. వర్తకులు మొగిలి విషయం. గుర్తుకురాగా చంపలేసుకుని జరిగిన దానికి పశ్చాత్తాపం చెంది తిరిగి మిరియాలుగా మార్చి స్వామి కోవెల కట్టిస్తామని మొక్కుకొన్నారట. అప్పుడు మిరియాలుగా మారినవి వారికి వచ్చిన లాభంలో వ్యాపారుల మాట మరిచారు. డబ్బు, వస్తువులు మోసుకొస్తున్న వషభం తప్పిపోయింది. అది నేరుగా మొగిలి శ్వర స్వామి సన్నిధి చేరిందట. వ్యాపారులు దానిని అచ్చట కనుక్కొని ఆపై గర్భగుడిని కట్టించారని స్థల పురాణం చెబుతుంది.

సిద్ధి పొందిన తాత నారాయణస్వామి

కైవారం నుండి గాజుల వ్యాపారం నారాయణ దాసు ఈ ప్రాంతంలో వ్యాపారం చేసేవారు. అతను విడిది చేసేవాడు. మొగిలి కణం ఒక గుంట వద్ద నిలిపి ధ్యానంలో నిమఘ్నమయ్యాడు. స్వామి దర్శనం ఇచ్చి ఒక్క బేనాసరాయి నిచ్చారట. తాత దానిని నోట్లో వేసుకోగా అది కరిగిపోయింది. స్వామి దయతో దాసు సిద్ధిని పొందారు. వారు గొప్ప కవిగా భవిష్యత్తు జ్ఞానం పొంది కొన్ని గ్రంథాలు రచించారు. ఈ క్షేత్రానికి హరిహర క్షేత్రం అని బిరుదు కలదు. మొగిలిలో కార్తీకమాసంలో ప్రత్యేక పూజలు ఆచరిస్తున్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ఇచట జరుగుతాయి.

సౌరభం.. స్కంద పుష్కరిణి..

కార్వేటినగరం సంస్థానాధిసుల కాలంలో నిర్మాణం

ప్రజాశక్తి -వెదురుకుప్పం

చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో కార్వేటినగరం మండలం ఉంది. కార్వేటి అంటే అడవిని కొట్టి నిర్మించిన గ్రామం అని అర్థం. అందువల్లనే ఇది కార్వేటినగరం అని పేరు వచ్చిందని తెలిసిన పెద్దలు చెబుతుంటారు. ఇక్కడ నిర్మించిన స్కంద పుష్కరిణి వాస్తుశిల, కళలను ప్రతిబింబిస్తుంది. దక్షిణ భారతదేశంలోనే పెద్దదిగా పేరుగాంచింది. ఈ స్కంద పుష్కరిణి 14.5 ఎకరాల్లో కార్వేటినగరం సంస్థానాధిసుల కాలంలో నిర్మితమైంది. పుష్కరిణి మెట్లను చూడగానే అలనాటి వాస్తు శిల్పకళ కనువిందు చేస్తుంది. దేవత మూర్తులు, వివిధ రకాల చేపలు, స్త్రీ పురుషుల నత్యం ఇలా ఎన్నో మెట్లు పైన దర్శనమిస్తున్నాయి. పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. కోనేరులో నీటిమట్టం

ఎటు వైపు చూసిన సమానంగా కనిపించడం ఇక్కడ ప్రత్యేకత. అప్పటి కాలంలో ఇంజనీర్ వ్యవస్థ ఎలా ఉందో ఇప్పటి తరానికి అర్థం కాని, అంతుపట్టని రహస్యం అని ప్రచారం ఉంది. ఈ కోనేరు ఎండి పోకుండా అప్పట్లోనే ముందు చూపుతో భావితరాలకు కనువిప్పుగా బావులను తవ్వించారు. ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) లో విలీనం చేశారు.

ప్రజల దాహార్తిని తీర్చడానికి...

కార్వేటి నగరం సంస్థానాధిశుడైన వెంకట పెరుమాళ్ మహారాజు ఈ కోనేరును తొవ్వించారు. 19వ శతాబ్దంలో నిర్మించారు .అప్పట్లో ఏర్పడిన తీవ్ర కరువు పరిస్థితుల్లో స్థానిక ప్రజలే కాకుండా, చుట్టుపక్కల నుండి మండల వాసులకు దాహర్తి తీర్చడానికి దీన్ని తొవ్వించారని ప్రతీతి. కూలీలకు రాజా ధనాగారం లోని సంచుల నుంచి మహారాజు పిడికిలి నిండా ధనాన్ని తీసి ఇచ్చారని పూర్వికులు చెబుతుంటారు. ఏటా రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, సుబ్రహ్మణ్యస్వామి తెప్పోత్సవాలు ఈ స్కంద పుష్కరిణిలో నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలు చూడటానికి తెలుగు రాష్ట్రంలోనే కాకుండా పక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. స్వామివారిని దర్శించుకుని మొక్కు చెల్లించుకుంటారు. ఇది మహా అద్భుతమైన కట్టడం అని నగరవాసుల నమ్మకం.

ప్రజాశక్తి దినపత్రికు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో
ప్రజ పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని
సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక
మరింత పురోభివృద్ధి
చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కె. గుర్రప్ప, ట్రాన్స్‌కో ఎ.ఇ
యాదమరి మండలం.

ప్రజాశక్తి దినపత్రిక 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో
అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో
పయనిస్తున్న దినపత్రిక
ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం
సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి
ఇవే మా శుభాకాంక్షలు
తహశీల్దార్ మరియు వి.ఆర్.ఓ లు
యాదమరి మండలం, చిత్తూరు జిల్లా.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం
పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే
ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం
జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే
మా హృదయపూర్వక శుభాకాంక్షలు

100 రోజుల ఉపాధి హామీ
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం
ఆంధ్రప్రదేశ్
జి.ధనలక్ష్మి, యం.పి.డి.ఓ
ఉపాధిహామీ సిబ్బంది,
పూతలపట్టు మండలం

ప్రత్యామ్నాయ జర్నలిజానికి ప్రతీక ప్రజాశక్తి

రేణిగుంట ఎస్టేట్‌లో తిరుపతి ఎడిషన్

తెలుగు నేలపై చైతన్య కిరణం ప్రజాశక్తి... 'ప్రతి అక్షరం - ప్రజల పక్షం'గా సాగుతూ ప్రత్యామ్నాయ ప్రజా జర్నలిజానికి అసలుసిసలైన ప్రతీక.. ఇది అక్షర తూటాలతో అవినీతి, అక్రమాలను చీల్చి చెండాడుతుంది. ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడుతుంది. ధనస్వామ్యంపై ధ్వజ మెత్తుతుంది. నిస్సహాయుల తరుపున నికరంగా నిలబడుతుంది. సమాజ మార్పుకు విశేష కృషి చేస్తుంది. అందుకే అది ప్రజల పత్రికగాను, కార్మిక, కష్టజీవుల పత్రికగాను గుర్తింపు పొందింది. ఈ పత్రికకు అడుగడుగునా జన సహాయం అందుతూనే ఉంది. ప్రజలే దీనికి అండాదండ. అన్ని రంగాలకు చెందిన వార్తలు ప్రచురిస్తూ ప్రజాశక్తి ప్రజల ఆదరణ పొందుతోంది. వార పత్రిక నుంచి దిన పత్రికగా, ఆ తరువాత టాబ్లాయిడ్, అనంతరం కలర్ పత్రికగా ఆవిర్భవించింది. ప్రత్యేక అంశాలతో ప్రజలను ఆకట్టుకుంటూ దినదినాభివృద్ధి చెందుతోంది. దీనిలో భాగంగానే పత్రిక అంచెలంచెలుగా ఎదుగుతూ నేడు 44వ వార్షికోత్సవం నిర్వహించుకుంటోంది. ఈ నేపథ్యంలో ప్రజాశక్తి ప్రస్థానాన్ని గుర్తు చేసుకుందాం.



విజయవాడలో ప్రజాశక్తి దినపత్రిక ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న సుందరయ్య, వేదికపై నంబూద్రిపాద్, మోటూరు హనుమంతరావు (ఫైల్ ఫొటో)

ప్రజాశక్తి - తిరుపతి డెస్క్

1980 సంవత్సరపు ఆఖరి రోజులు. అఖిలపక్ష రైతు ఉద్యమం రాష్ట్ర రాజకీయాలను ఉర్రూతలూపింది. మూడు నెలలపాటు రకరకాల పిలుపులతో రాష్ట్రం వేడెక్కింది. వారపత్రికగా నడుస్తున్న 'ప్రజాశక్తి' ఉద్యమావసరాలకు సరిపోవడం లేదనే ఆవేదన పెరుగుతోంది. మరో వైపున పత్రికల విస్తరణ ఊపందుకుంది. అలాంటి తరుణంలో సిపిఎం పశ్చిమ బెంగాల్ కమిటీ నుంచి అనుకోని ప్రతిపాదన వచ్చింది. అరవయ్యవ దశకంలో ఆంధ్రప్రదేశ్ కమిటీ తన దినపత్రిక అచ్చుయంత్రాన్ని బెంగాల్ కమిటీకి విక్రయించింది. దానిపైనే అప్పటి వరకూ బెంగాల్‌వారు గణశక్తిని సాయంకాలపు పత్రికగా ప్రచురిస్తున్నారు. ఇప్పుడు తాము కొత్త మిషన్ కొంటున్నామని, పాత మిషన్ కావాలంటే అప్పటి ధరకే అందజేస్తామన్నది వారి ప్రతిపాదన. దీనిపై సీనియర్ నాయకులు వెనువెంటనే చర్చించి ఆమోదించారు. ప్రజాశక్తి వారపత్రికను దినపత్రికగా వెలువరించాలని నిర్ణయించారు. రాష్ట్ర కమిటీ ఆ మేరకు ప్రకటన చేసింది. ఆ ప్రకారం 1981 ఆగస్టులో వారపత్రిక ప్రచురణ ఆగింది. 'వారపత్రికగా సెలవు–దినపత్రికగా మీ సేవకు సిద్ధం' అంటూ నాటి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, ప్రజాశక్తి దినపత్రిక ప్రథమ సంపాదకులు మోటూరు హనుమంతరావు వీడ్కోలు సంపాదకీయం రాశారు. దినపత్రిక సన్నాహాలు మొదలయ్యాయి.

నిజానికి ప్రజాశక్తికి 80 ఏళ్ల చరిత్ర ఉంది. నలభయ్యవ దశకంలో అది ప్రజల పత్రికగా, శ్రమజీవుల వాణిగా పేరొందింది. భాషా సంస్కృతి తదితర అంశాల్లో కూడా ప్రజాప్రయోజనాలకు పట్టం కట్టింది. ఇది సహించలేని వాళ్లు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్ – ప్రజాశక్తి పాస్' అంటూ అక్కసు వెలిబుచ్చేవారు. చదువురాని వాళ్లను కూడా చైతన్యపరిచేలా పదునైన భాషలో పత్రిక రావడమే వారి ఆగ్రహానికి కారణం. ప్రభుత్వ నిర్బంధానికి గురైన తర్వాత మళ్లీ సాధారణ పరిస్థితులు ఏర్పడి పత్రికను పునరుద్ధరించినా ఆ పేరుతోగాక విశాలాంధ్ర పేరుతో వచ్చింది. మళ్లీ రాజకీయావసరాలరీత్యా 1968 నుంచి దాదాపు పదమూడేళ్ల పాటు ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రిక ప్రచురించడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. దీంతో మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. పుచ్చలపల్లి సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు.

ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీలవాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన జరిగిన సభలో ఇఎంఎస్.నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య.. కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటి పేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున:ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ జయంతి ఉత్సవాలు వచ్చాయి. ఆ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

కొత్త యంత్రం.. నూతన భవనం

అప్పటికే తెలుగు దినపత్రికల్లో కొత్త పోకడలు ఊపందుకున్నాయి. ఆంధ్రప్రభ స్థానంలో ఈనాడు అగ్రశ్రేణి దినపత్రికగా అవతరించింది. జర్నలిజంలో కొత్త ధోరణులు తీసుకొస్తున్నది. పార్టీ సంబంధమైన వార్తలను కూడా ప్రజాశక్తిని మరపించేలా ఇవ్వాలన్నది దాని వ్యూహం. ఆ విధంగా 1982లో మహాసభ సందర్భంగా నాయకుల ఇంటర్వ్యూలు వగైరాలు ఎంతో విస్తృతంగా ఇచ్చింది. వనరులు, నిపుణులు ఎక్కువ. ఇలాంటి తరుణంలో ప్రజాశక్తి పాఠకుల్లో కూడా మరింత కొత్తదనం కావాలనే ఆకాంక్ష పెరిగింది. ఈలోగా ఎన్‌టిఆర్ రంగప్రవేశం, విజయం ఇవన్నీ రాజకీయాలను, మీడియాను అమితంగా ప్రభావితం చేశాయి. ఈ నేపథ్యంలో బెంగాల్ నుంచి తెచ్చుకున్న పాతమిషన్‌పై పత్రికను ప్రచురించడం ఆచరణ సాధ్యం కాని విషయంగా మారింది. అందుకే ఆఫ్‌సెట్ యంత్రాన్ని తెప్పించాలని నిర్ణయమైంది. అప్పటివరకూ మార్క్సిస్టు కార్యాలయంలో ఒక భాగంగా తీసుకుని నడుస్తున్న ప్రజాశక్తికి నూతన భవనం కూడా అవసరమని భావించారు. అలాంటి సమయంలో ఉద్యమ శ్రేయోభిలాషి కాట్రగడ్డ శ్రీనివాసరావు.. నవరంగ్ టాకీస్ పక్కన ఉన్న విలువైన స్థలాన్ని ప్రజాశక్తికి ఇచ్చేందుకు ముందుకొచ్చారు. 1983 మే 1న, ఆ రోజు మేడే మాత్రమే కాక సుందరయ్య జన్మదినం కూడా. ఆయనకు మహాభిమాని, సన్నిహితుడు అయిన శ్రీనివాసరావు ఆ రోజునే భవనాన్ని అంకితం చేయాలని నిర్ణయించారు. సీనియర్ నాయకులైన బిటి.రణదివే వచ్చి భవన ప్రారంభోత్సవంతో పాటు ప్రధానోపన్యాసం చేశారు.

ఆఫ్‌సెట్‌లో అందంగా ముద్రించిన పత్రికను చూసి పాఠకులు ఎంతగానో మెచ్చుకున్నారు. అప్పటినుంచి సాంకేతికంగానూ పత్రికలో నూతన ప్రయోగాలు మొదలయ్యాయి. మిగిలిన వారికున్న హంగులు లేకున్నా పత్రికలోని యువ మిత్రులు ప్రయోగశీలతతో దాన్ని విభిన్నంగా తేవడానికి ఎప్పటికప్పుడు ప్రయత్నించారు. ఇతర ప్రముఖ పత్రికలవారు కూడా హర్షిస్తూ వచ్చారు. పార్టీ పత్రికే అయినా ప్రజాశక్తి భిన్నంగా ఉంటుందనే వాదన బలపడింది.

ప్రత్యేకతలు - ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రికస్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్టు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్‌ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రచారాన విషయాలేవీ దెబ్బతినకుండా ఉండటం వంటి అంశాలపై ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి. పేజీల తగ్గింపు పత్రిక సర్క్యులేషన్‌ను తీవ్ర ప్రభావితం చేయకపోవడం ఆశ్చర్యకరమైన వాస్తవం. ఒక ప్రధాన దినపత్రిక నాలుగు పేజీలతో వెలువడి నిలదొక్కుకున్న ఉదాహరణ ఆధునిక తెలుగు జర్నలిజంలో మరి కనిపించదు. అయితే అది కోరుకున్న పరిస్థితి ఏమీ కాదు. వీలు చిక్కగానే ప్రజాశక్తి తిరిగి ఆరు పేజీలకు పెరిగింది. ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జతచేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేషకృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతలలో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు హనుమంతరావు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలతో ధీటుగా అది ముందుకు సాగింది. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వామపక్ష లౌకిక శక్తుల ఐక్యతను పెంచడం దాని ప్రధాన నినాదమైంది. అప్పట్లో అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీకి మద్దతునిస్తూనే విధానపరమైన అంశాల్లో నిక్కచ్చిగా విమర్శలు చేసేది.

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1997లో విశాఖపట్నంలో మూడో ఎడిషన్ మొదలైంది. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది. 2000లో నాటి చంద్రబాబు ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా సాగిన ఉద్యమంతో ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో ప్రజాశక్తి పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి. 2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, ఒంగోలు, రాష్ట్ర విభజన అనంతరం శ్రీకాకుళం, అనంతపురం ఎడిషన్లు వచ్చాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, పునాది, మారిన థృక్పథం ఇవన్నీ ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి.

1990
ప్రజాశక్తికి మరోమలుపు

కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే వివిధ దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశపెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకున్నది.. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకు కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజినేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది. 1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు. దశమ వార్షికోత్సవం వాస్తవానికి రాజకీయంగా, పత్రికాపరంగా కొత్త దశకు సూచన. తర్వాతకాలంలో పత్రిక అభివృద్ధి వేగం పుంజుకుంది. 1991లో సోవియట్ విచ్ఛిన్నం, 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం వంటి సందర్భాల్లో ప్రజాశక్తి నిర్వహించిన పాత్ర దాన్ని ప్రగతిశీల లౌకిక శక్తులకు మరింత దగ్గర చేసింది. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా తీసుకొచ్చిన 'దిక్సూచి' యూనివర్సిటీ విద్యార్థులను విపరీతంగా ఆకట్టుకుంది.

ప్రశ్నే..ప్రగతికి దిక్సూచి..!

యుగంధర్ బాబు,
జన విజ్ఞాన వేదిక రాష్ట్ర
కార్యవర్గ సభ్యుడు

ప్రజాశక్తి -గంగవరం

అది 9వ తరగతి గది. సైన్స్ మాస్టారు గ్రహణాల గురించి పాఠం చెబుతున్నాడు. "సూర్యునికి భూమికి మధ్య చంద్రుడు అడ్డం వచ్చినప్పుడు, సూర్యకాంతిని చంద్రుడు అడ్డుకోవడం వల్ల సూర్యగ్రహణం ఏర్పడుతుంది.. అలా కాకుండా చంద్రునికి ,సూర్యునికి మధ్య భూమి వచ్చినప్పుడు భూమి నీడ చంద్రుని పై పడడం వల్ల చంద్రగ్రహణం ఏర్పడుతుంది" అని చెప్పాడు. తరగతి గదిలోని రాము ఈ పాఠాన్ని బాగా అర్థం చేసుకున్నాడు. రాము ఎప్పుడూ పాఠాల్ని చాలా బాగా శ్రద్ధగా విని అర్థం చేసుకుంటూ ఉంటాడు.

రాము పాఠశాల నుంచి ఉత్సాహంగా ఇంటికి వెళ్ళాడు. యాదచ్ఛికంగా ఆరోజు చంద్రగ్రహణం. రాము వాళ్ళమ్మ నీళ్లన్నీ పారపోస్తూ, పాత్రలు ఖాళీ చేస్తూ హడావిడి చేస్తుంటుంది. రాము "ఏంటమ్మా ఎందుకు ఇంత హడావిడి చేస్తున్నావు" అని అడిగాడు .'ఈరోజు చంద్రగ్రహణం కదరా' అందువల్ల ఇవన్నీ చేస్తున్నాను. చంద్రున్ని కేతువు మింగుతాడు కదా, అది అరిష్టం. అందుకే ఇల్లంతా శుభ్రం చేస్తున్నాను". అనింది. రాము" అమ్మ అదంతా వట్టిది. మా సార్ చెప్పాడు. భూమి నీడ చంద్రుని పై పడి చంద్రగ్రహణం ఏర్పడుతుంది. అంతేగాని కేతువు మింగడు" అని చెప్పాడు.

రాము వాళ్ళమ్మ రాముని చెంపపై ఫట్టుమని కొట్టి "రేయ్ అదంతా తప్పు . చంద్రున్ని కేతువు మిగతాడు కాబట్టే గ్రహణం ఏర్పడుతుంది "అని చెప్పింది. తర్వాత రోజు తరగతిలో సైన్స్ టీచరు, రివిజన్ చేస్తూ చంద్రగ్రహణం ఎలా ఏర్పడుతుంది అని రాముని అడిగాడు. రాము వాళ్ళ అమ్మ చెప్పింది గుర్తు చేసుకుంటూ "చంద్రున్ని కేతువు మింగుతాడు సార్ .అందుకే గ్రహణం ఏర్పడుతుంది" అన్నాడు. మాస్టారు ఇంకో చెంపపై కొట్టి ,"అది తప్పురా భూమి నీడ పడుతుంది అప్పుడే చంద్రగ్రహణం ఏర్పడుతుంది" అని చెప్పాడు. రాము రెండు చెంపలు తడుముకుంటూ ఆలోచనలో పడ్డాడు.

వారం తర్వాత ఎంఈఓ ఇన్స్పెక్షన్ కి వచ్చినప్పుడు తరగతిలో ఇదే ప్రశ్న అడిగారు. రాము పైకిలేచి రెండు బుగ్గలు తడుముకుంటూ " సార్ ఇంట్లో అయితే చంద్రున్ని కేతువు మింగుతాడు సార్ .. అదే స్కూల్లో అయితే చంద్రుడి పై భూమి నీడ పడుతుంది సార్. అప్పుడు చంద్రగ్రహణం ఏర్పడుతుంది" అని చెప్పాడు. ఎంఈఓ తెల్లబోయాడు.

ఇప్పుడు చెప్పండి ఏది నిజం? ఏది మూఢనమ్మకం?. భూమి చంద్రునికి అడ్డొస్తుందని ఎన్నో ప్రయోగాలు చేసి, టెలీస్కోప్ నుండి చూసి గెలీలియోనుండి అందరూ కూడా చెప్పి దాన్ని రుజువు పరిచారు. మీరు కూడా సోలార్ ఫిల్టర్ తో గ్రహణం రోజున చూసే ఉంటారు. అదే కేతువు మింగుతుంది అని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవు, రుజువులు లేవు. ఊహించి రాసిన పురాణాల్లో, కథల్లో ఉన్నవి నిజం కాదు.దేనికి ఆధారాలు, రుజువులు ఉన్నాయో అదే నిజము. ఆధారాలు, రుజువులు లేకపోతే అది మూడు నమ్మకం అన్నమాట.

దాదాపు 2500 సంవత్సరాల క్రితమే గౌతమ బుద్ధుడు ఈ కింది విషయాల్ని తెలియజేశారు.

- ఏదైనా విషయాన్ని నీవు విన్న వెంటనే నమ్మొద్దు .
- ఏదైనా విషయాన్ని చాలామంది మాట్లాడారు, ప్రచారం చేశారు, కనుక నీవు నమ్మాలని అనుకోవద్దు.
- ఏ విషయం అయినా పెద్దవాళ్ళు చెప్పారు, గురువుగారు చెప్పారు కదా, అని నువ్వు నమ్మవలసిన పనిలేదు.
- ఏ విషయం అయినా తరతరాలుగా, సంప్రదాయంగా వస్తుంది కనుక దాన్ని నమ్మాలి అని అనుకోవద్దు.

ఏ విషయం అయినా సరే పరిశీలించి, వివరాలు తెలుసుకుని, విచక్షణతో నీవు తర్కించుకుని "నిజానికి దగ్గరగా ఉంది .ఆ నిజం చాలా మందికి మంచి చేకూరుస్తుంది, అని భావిస్తే ఆ విషయాన్ని నమ్మొచ్చు" అని బుద్ధుడు పేర్కొన్నాడు.

ఇలా తర్కించాలంటే మొట్టమొదట ప్రశ్నించడం నేర్చుకోవాలి. ఎప్పుడు? ఏమిటి? ఎందుకు? ఎలా? అని ప్రశ్నించాలి .అప్పుడే మనం ఏది నమ్మకమో, ఏది మూఢనమ్మకమో తెలుసుకోవచ్చు.

తెలియని విషయాన్ని తెలుసుకోవాలన్న తపన మనిషి యొక్క సర్వోత్తమమైన ఆశ. ఓ పిల్లవాడు మాటలు నేర్చుకుంటూనే ..ఇది ఏమిటి? అదేమిటి ? అని ప్రశ్నించడం మొదలుపెడతాడు. పెరిగే కొద్ది ఈ ప్రశ్నలు కూడా పెరుగుతూ పోతాయి. ఆ ప్రశ్నలు.. పాఠశాలల్లో ,కాలేజీలో, పని ప్రదేశంలో... ఇది ఇలా ఎందుకు ఉంది? అది అలా ఎందుకు ఉంది ?అని ప్రతి అంశాన్ని ప్రశ్నిస్తూ తరచి తరచి చూస్తూ పయనిస్తాడు. ఇలా ఈ ప్రశ్నల పరంపర ...వాటి జవాబులే ఈనాటి అనంతమైన ఆధునిక సైన్సు అభివద్ధికి మూలం.

భూమి బల్లపరుపుగా ఉందని, చాపలాగా ఉందని ఎన్నో పురాణాల్లో , ఎన్నో దేశాలలో అమలులో ఉంది. భూమి చుట్టూ సూర్యుడు తిరగడం లేదని ,అది తప్పని , సూర్యుని చుట్టూ భూమి తిరుగుతోందని చెప్పిందానికి బ్రూనోని సజీవ దహనం చేసింది ఈ సమాజం. కానీ ఇప్పుడు మనకు తెలుసు భూమి గోళాకారంగా ఉందని, సూర్యుడు చుట్టూ భూమి తిరుగుతోందని . ఎన్నో రుజువులు కూడా ఉన్నాయి.

కుటుంబాలలో చిన్ననాటి నుండి పురాణాలు, అశాస్త్రీయ భావనలు తమకు తెలియకుండానే పెంచి పోషిస్తూ ఒక తరం నుండి మరో తరానికి నోటి మాట ద్వారా బట్వాడా అవుతూ ఉంది. వర్షము రావాలంటే అడవులు, చెట్లెంత అవసరమో మీకు తెలుసు. కానీ వర్షం ఇంకెవరి వలనో పడుతుంది అని చెప్తే అది మూఢనమ్మకమే కదా. మెరుపు ఎలా ఏర్పడుతుంది మేఘాలలో విద్యుత్తు ఉద్గారం జరిగినప్పుడు ఏర్పడుతుంది. మరి అలాకాకుండా ఇంకేదో కారణం చెబితే అది మూఢ నమ్మకమే కదా. మీకు ఇప్పటికే తెలిసే ఉంటుంది.. ఏవి నమ్మకాలో ఏవి మూఢనమ్మకాలో.

శాస్త్రీయ భావనతో విషయాలను అర్థం చేసుకోవడాన్ని "శాస్త్రీయ దక్పథం" అంటారు. ఈ పదాన్ని నెహ్రూ గారు తన "డిస్కవరీ ఆఫ్ ఇండియా" అన్న పుస్తకంలో వాడారు. ఇదే విషయాన్ని మన రాజ్యాంగంలో ఆర్టికల్ 51లో పొందుపరిచారు." ప్రజలలో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించి, తద్వారా మానవతా వాదాన్ని ,నూతన విషయాల పట్ల జిజ్ఞాసను, సంస్కరణల పట్ల ఆసక్తిని అభివద్ధి చేయాలి" అని పేర్కొన్నారు.

పిల్లలు అందుకే ప్రశ్నించడానికి వెనుకాడకండి. "ప్రశ్నే ప్రగతికి మూలం". ప్రశ్న లేనిదే అభివద్ధి లేదు .ప్రశ్నించకుండా పోతే మనుగడ ముందుకు సాగదు .అందుకే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా పిల్లలలో ప్రశ్నించే గుణాన్ని అభివద్ధి చేయాలి .ప్రశ్నించే వాళ్ళని ఉత్సాహపరచాలి. మరిన్ని ప్రశ్నలు వేసేటట్టుగా తయారు చేయాలి. ప్రశ్నించే వాళ్ళని ఎగతాళి చేయకూడదు, కించపరచకూడదు. వాళ్ళని చిన్నచూపు చూసి వాళ్ళ తష్ణను చిదిమి వేయకూడదు.

ప్రశ్నలు అడగమని ప్రోత్సహించాలి. సొంత సమాధానాలను వెతకమని ఉత్సాహపరచాలి. టీవీలను, వీడియో గేమ్లను పక్కనపెట్టి శాస్త్రీయ కార్యక్రమాల పట్ల ప్రోత్సాహం, ప్రాధాన్యత ఇవ్వాలి. పిల్లలు పెరిగి పెద్దయిన తర్వాత సైన్స్ ను ముఖ్య అంశంగా తీసుకుని ఉన్నత చదువులు చదువుకోవడం ప్రోత్సహించాలి . సైన్స్ లో ఉన్నత చదువులు చదివితే సమాజం పట్ల అవగాహన పెంచడానికి ఆస్కారం ఏర్పడుతుంది. మూఢనమ్మకాలు తగ్గడానికి అవకాశం ఉంటుంది.

సైన్సు ఎంతో అభివద్ధి చెందిన ఈ రోజులలో సైన్స్ ప్రసార సాధనాలను వాడుకుంటూ అశాస్త్రీయ భావనలను, మూఢనమ్మకాలను.. టీవీలలో, సోషల్ మీడియాలో ,వాట్సాప్ లో, యూట్యూబ్ లో ప్రచారాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. మీరు జాగ్రత్తగా ఆ అంశాలను గమనించి గుడ్డిగా నమ్మకండి కరోనా వల్ల ప్రపంచమంతా అతలాకుతలమైనప్పుడు, ఎలాంటి నమ్మకాలు, మూఢనమ్మకాలు ప్రజల్ని కాపాడలేదు ,సైన్స్ వల్ల కనిపెట్టిన టీకాలు మాత్రమే ప్రజల్ని కాపాడాయి.

ఆధునిక సైన్స్ సమాజాన్ని నిర్మించడంలో మీరు మాత్రమే ముఖ్యమైన పాత్ర నిర్వహించగలరు. ఎందుకంటే మీరు మాత్రమే ఆలోచించగలరు ,మీరు మాత్రమే ప్రశ్నించగలరు, మీరు మాత్రమే ఎలాంటి ముద్రలు, అపోహలు లేకుండా అందరిని సమానంగా చూడగలరు. మీ ప్రశ్నల ద్వారా... భవిష్యత్తులో మూఢనమ్మకాల రహిత సమాజంలో ఈ దేశం మేల్కోనాలని.. అందుకు మీరందరూ ప్రయత్నించాలని కోరుకుంటున్నాను.

44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో...
ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక
నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా విలేకరులకు, సిబ్బందికి
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
గురుమూర్తి,
యాదమరి మండలం,
చిత్తూరు జిల్లా.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక,
ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి
నిజాన్ని నిర్భయంగా రాస్తూ ... ప్రజల పక్షాన నిలిచి
నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు
పి. నాగేశ్వర రావ్, యం.ఈ.ఓ-1
రమేష్, యం.ఈ.ఓ-2
బంపారుపాళ్యం (మం), చిత్తూరు జిల్లా.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో
ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో
చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి
చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బి.నిశ్చిల్ బాబు
కె.పాండు రాజన్
కాశిరాల చెక్‌పోస్ట్, యాదమర్రి మండలం

ప్రతి భక్తుడూ సంతృప్తిగా దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు

కాణిపాకం క్షేత్ర ప్రాముఖ్యత, విశిష్టతకు విస్తృత ప్రచారం కల్పించాలి: కలెక్టర్

ప్రజాశక్తి- ఐరాల

సెప్టెంబర్ 7 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్న కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి బ్రహ్మోత్సవాల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం కాణిపాకం ఆలయ పరిపాలన భవనంలోని సమావేశపు మందిరంలో పూతలపట్టు ఎంఎల్ఏ కె.మురళి మోహన్, ఎస్.పి మణికంఠ చందోలు, ఆలయ ఈఓ వాణి తో కలసి సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి బ్రహ్మోత్సవాలు 7న వినాయక చవితి రోజున ప్రారంభమై 21 రోజులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రెవెన్యూ, పోలీస్, ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్, వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్, ఏపిఎస్ ఆర్‌టిసి, అగ్నిమాపక శాఖ, తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవ ఏర్పాట్లను 2 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణకు అవసరమైన సిబ్బందిని కేటాయించడం జరుగుతుందన్నారు. కాణిపాకం వెళ్లే రోడ్డు మార్గాలు, స్వామివారి రథం తిరిగే మార్గాలకు అవసరమైన మేర మరమ్మతులు చేసి సిద్ధం చేయాలని ఆర్అండ్‌బి అధికారులను, యాత్రికుల సౌకర్యార్థం ప్రాథమిక తాత్కాలిక వైద్యశాల ఏర్పాటు చేయాలని డిఎంఅండ్ హెచ్‌ఓను, దేవస్థాన పరిసర ప్రాంతాలను, రోడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిపిఓను ఆదేశించారు. భక్తుల సంఖ్యకు అనుగుణంగా బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్‌టిసి అధికారులను, ప్రమాదాల నివారణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అగ్నిమాపకశాఖ అధికారులను, కార్యక్రమ ఏర్పాట్లు, బ్రహ్మోత్సవ వివరాలను భక్తులకు తెలియజేసేలా విస్తృత ప్రచారం కల్పించాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్, అదనంగా జెనరేటర్‌లను ఏర్పాటు చేసుకోవాలని విద్యుత్‌శాఖ అధికారులను, ఆలయాల పరిసరాలలో సిసి కెమెరాల ఏర్పాటు, కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసి శాంతిభద్రతల పర్యవేక్షించాలని పోలీస్ శాఖను ఆదేశించారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేలా తగు ఏర్పాట్లు చేయాలని, దైవ దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడు సంతృప్తిగా భగవంతుడి దర్శనం చేసుకుని వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అందరూ సమన్వయం తో పనిచేసి విజయవంతం చేద్దామని అన్నారు. తెలిపారు. ఆలయ పరిసరాల్లో భక్తుల తాకిడికి అనుగుణంగా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించే కార్యక్రమాలను, క్షేత్రం ప్రాముఖ్యత, విశిష్టతకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. ఆలయ అర్చకులు, ప్రభుత్వ సిబ్బంది, ఉభయదారులు సమిష్టిగా, సాంప్రదయబద్ధంగా కార్యక్రమ నిర్వహణకు కంకణబద్ధులు కావాలని తెలిపారు. ఎస్‌పి మాట్లాడుతూ కాణిపాకం వచ్చే రోడ్డు మార్గంలో గుంతలు పూడ్చడం, అవసరమే ప్రదేశాలలో, మలుపుల వద్ద తాత్కాలికంగా లైట్‌లు ఏర్పాటు చేస్తే రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చన్నారు. యాత్రికుల రద్దీని బట్టి పార్కింగ్‌కు సూచిక బోర్డులు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రించడం జరుగుతుందన్నారు. సిసి కెమెరాల ద్వారా శాంతి భద్రతల పర్యవేక్షణ జరుగుతుందన్నారు. కమాండ్ కంట్రోల్ రూంలో టివిలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలీస్ సిబ్బందితో సివిల్ డ్రెస్‌లో నిరంతరం పర్యవేక్షిస్తామన్నారు. దాదాపుగా 450 మంది పోలీస్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను చేసేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో డీఎస్పీ సాయినాథ్, ఎక్సైజ్ శాఖ అధికారి ఆయిషా బేగం, ఏఈఓలు రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, ధనుంజయ్, హరి మాధవరెడ్డి, కృష్ణారెడ్డి, అధికారులు, ఉభయదారుల సంఘం అధ్యక్షులు ఈశ్వర్ బాబు, మాజీ చైర్మన్ మణి నాయుడు, సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, ఎమ్మెల్యే

జిల్లాలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

క్రీడాపోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు ఆగస్ట్ 26 నుండి 31వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని డిఎస్ఓ బాలాజీ పేర్కొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలలో భాగంగా మంగళవారం ఉదయం జిల్లా క్రీడాప్రాధికార సంస్థ మైదానంలో చిత్తూరు పట్టణంలోని వివిధ పాఠశాలలో 8, 9వ తరగతి చదివే బాల బాలికలతో 'ఫిట్ ఇండియా ప్లేడ్జ్' విద్యార్థులకు క్రీడా పోటీలు (అథ్లెటిక్ – లాంగ్ జంప్, షాట్ పుట్, 100, 200, 800, మీటర్ పరుగు) నిర్వహించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు, వివిధ పాఠశాల బాలబాలికలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
దుర్గాప్రసాద్
తగ్గువారిపల్లి సెక్రటరీ
బంగారుపాళ్యం

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలోప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎ. లక్ష్మినారాయణ – జిల్లా అధ్యక్షులు
కె. భోగేశ్వర పిళ్లై – జిల్లా ప్రధాన కార్యదర్శి
కె. భాను ప్రకాష్ – జిల్లా ప్రధాన వర్కింగ్ ప్రెసిడెంట్
మరియు కార్యవర్గ సభ్యులు
ఎ.పి. పబ్లిక్ హెల్త్ & మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్
చిత్తూరు జిల్లా

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మార్గదర్శి ఇంగ్లీషు మీడియం స్కూల్
Recognised by Govt.of A.P.
శివాలయం దగ్గర, పూతలపట్టు
Cell:9490830732, 8885557771
NAVADEEP 566
SHALINI 554
K.MANIKANTA 526
ఆధునిక విద్యకు నిలువెత్తు నిదర్శనం!
అద్భుత విజయాలకు అసలైన సాక్ష్యం !!
'మార్గదర్శి'
బస్సు సౌకర్యం కలదు
- అనుభవం కలిగిన ఉపాధ్యాయ బృందం
- బస్సుపాసు సౌకర్యం
- కార్పొరేట్ స్థాయిలో అన్నిటికన్నా వ్యక్తిగత శ్రద్ధ
- చదువులోవెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ, ప్రత్యేక కోచింగ్
- క్రమం తప్పని వారంతపు, మాసాంతపు పరీక్షలు నిర్వహణ.
- హిందీ సబ్జెక్టునందు ప్రాథమిక, మాధ్యమ, రాష్ట్ర మరియు విశారద పరీక్షలు ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం జరుపబడును.
సుధీర్ కుమార్
కరెస్పాండెంట్

R.C.No. 197539/A2/2018
Estd: 2013
విజేత ఇంగ్లీషు మీడియం హైస్కూల్
(ఆం.ప్ర ప్రభుత్వముచే గుర్తించబడినది)
సాయినగర్ కాలనీ, తగ్గువారిపల్లి, బంగారుపాళ్యం (మం), చిత్తూరు జిల్లా - 517416
నర్సరీ నుండి 10వ తరగతి వరకు
ఇంగ్లీషు మీడియం విద్యారంగంలో విశేష అనుభవం కలిగి, ఉన్నత ప్రమాణాల సాధనకై కృషి చేస్తున్న మా పాఠశాలలో మీ పిల్లలను చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారుబాటలు వేయడానికి మీ సహాయ సహకారములను అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ...
అన్ని ప్రాంతాల నుండి బస్సు సౌకర్యం కలదు
వివరములకు సంప్రదించండి: 9985325726, 6304265647, 7013370293

పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యకు కేరాఫ్

'దేవి బాల మందిర్ హైస్కూల్'

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతూ పేద మధ్యతరగతి విద్యార్థులకు తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తోంది స్థానిక సంతపేటలోని దేవీ బాల మందిర్ హైస్కూల్. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు నేడు అనేక రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉండడమే ఇందుకు నిదర్శనం. 1987లో దేవీ బాలమందిర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ త్యాగరాజన్ సీనియర్ హిందీ పండిట్ స్థాపించారు. ఆయన కుమార్తె జ్ఞాపకార్థం దేవి బాల మందిర్ విద్యాసంస్థను 1987లో ఆహ్లాదకరమైన వాతావరణం చక్కటి తరగతి గదులు, క్రీడాప్రాంగణంతో ఏర్పాటు చేశారు. అమ్మఒడి ఆశ్రయంలో తల్లిదండ్రులు లేని పిల్లలకు ఉచిత విద్యను అందిస్తూ సేవాభావం చాటుకుంటుంది. రవీంద్రనాథ్ పాఠశాల డైరెక్టర్‌గా వ్యవహరిస్తూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నారు. అలాగే పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత నేతృత్వంలో మ్యూజిక్, కరాటే, డ్యాన్స్, అబాకస్, యోగలో విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. పేద,మధ్య తరగతికి తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్న దేవి బాలమందిర్ హైస్కూల్‌కు చిత్తూరు, పరిసర ప్రాంతాల నుండి విద్యార్థులు చేరేందుకు ఆసక్తి చూపుతున్నారు. తెలుగు సాంప్రదాయ పండుగలను పాఠశాల ఆవరణంలో నిర్వహించడంతోపాటు విద్యార్థులు సాంస్కృతిక రంగాల్లో రాణించేలా ప్రోత్సహిస్తోంది.

మరుగుదొడ్ల ఫోటోల బాధ్యతను తొలగించాలి: యుటిఎఫ్

డీఈఓకు వినతి పత్రం అందిస్తున్న యుటిఎఫ్ నేతలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఉపాధ్యాయులకు బోధనేతర పనులు రద్దుచేసి బోధనకు మాత్రమే పరిమితం చేయాలని, ప్రత్యేకించి మరుగుదొడ్ల ఫొటోలు తీసే బాధ్యత నుంచి తొలగించాలని మంగళవారం డీఈఓకు యుటిఎఫ్ నేతలు వినతిపత్రం అందించారు.

ఈసందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవీ.రమణ మాట్లాడుతూ మరుగుదొడ్ల ఫొటోలు తీసే బాధ్యత నుంచి తొలగించాలని గత ప్రభుత్వంపై పోరాటాలు చేశామని, పోరాటాల ఫలితంగా ప్రస్తుత ప్రభుత్వం మరుగుదొడ్ల ఫోటోల బాధ్యత నుంచి ఉపాధ్యాయులను తొలగిస్తూ ఉత్తర్వులు ఇచ్చిందని అన్నారు. కానీ ఈ ఫోటోలు ఎస్ఎంసి ఛైర్మన్, సభ్యులు, గ్రామ సచివాలయ సిబ్బంది చేత చేయించాలని చెప్పారని, అలాగే రోజు సాయంత్రం 3 గంటల నుండి 3.30 నిమిషాల మధ్య పది అంశాలతో కూడిన గూగుల్ ఫామ్ పూర్తి చేసి ప్రధానోపాధ్యాయులు అప్లోడ్ చేయాలన్నారని, ఎస్ఎంసి సభ్యులు, సచివాలయ సిబ్బంది ఫోటోలు తీయకపోతే ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని అన్నారని, మరుగుదొడ్ల ఫోటోల బాధ్యత తగ్గిందని భావిస్తున్న తరుణంలో మరింత భారాన్ని మోస్తూ ఉత్తర్వులు ఇవ్వడాన్ని యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు. ఫోటోలకు సంబంధించి ఏ రకమైన పనులు ఉపాధ్యాయులకు అప్పజెప్పరాదని తక్షణం మరుగుదొడ్ల ఫోటోలు తీసే పనిరద్దు చేయాలని కోరారు. అలాగే అన్ని రకాల బోధనేతర పనులను ఉపాధ్యాయుల నుండి తొలగించి బోధనకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.మణి గండన్, నాయకులు జగన్మోహన్ రెడ్డి, రెడ్డెప్ప నాయుడు, ఎస్‌పి.బాషా, పార్థసారథి, గణేష్ కుమార్, సాధన కుమార్, రవీంద్ర, సురేష్ బాబు,శ్రీరాములు, శ్రీధర్ నాయుడు, బి.మంజుల రాణి పాల్గొన్నారు.

వారం రోజుల్లో పెండింగ్ జీతాలు చెల్లించాలి

కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న చింతా మోహన్

ప్రజాశక్తి- కుప్పం టౌన్ : విభజించి పాలించు అన్న ధోరణిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెళ్తున్నారని మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్రావిడ వర్సిటీ పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని, ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలోని ద్రావిడ వర్సిటీలో పనిచేస్తున్న సిబ్బందికి 13 నెలలుగా జీతాలు అందకపోవడం బాధాకరమన్నారు. జీతాలు రాకపోయినా బతికి ఉన్నారంటే ఇది ఓ అద్భుతమన్నారు. సుమారు 250మంది జీతాలు లేక తిండికి ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. వారం రోజుల్లో పెండింగ్ జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని, కుప్పం నియోజకవర్గంలో ఉద్యోగం లేక నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం టికెట్లను బ్లాక్‌లో అమ్ముకుంటున్నట్లు ధ్వజమెత్తారు. టీటీడీలో లక్షల సంఖ్యలో బ్లాక్‌లో టికెట్లను అమ్ముతున్నారని ఆరోపించారు. సీఎం చంద్రబాబు స్పందించి, బ్లాక్‌లో అమ్ముతున్న టికెట్లను వెంటనే ఆపాలన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలన కన్నా చంద్రబాబు పాలన బాగుంది అంటేనే సీఎం స్టాలిన్ పరిపాలన ఇంకా బాగుందన్నారు. తమిళనాడులో ఎస్సీ కులానికి చెందిన వ్యక్తిని చీఫ్ సెక్రటరీగా సీఎం నియమించినట్లు తెలిపారు. కానీ ఏపీలో దళితులకు తగిన ప్రాధాన్యం లభించడం లేదని, దళితులను విభజించి పాలించు అన్న ధోరణిలో బాబు పాలన ఉందంటూ ధ్వజమెత్తారు.

'తాత్కాలిక సిబ్బంది వేతనాలకు సహకరించండి'

ప్రజాశక్తి- కుప్పం రూరల్: ద్రావిడ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న తాత్కాలిక సిబ్బంది వేతనాలు అందించి సహకరించాలని కోరుతూ వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దొరస్వామి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కిరణ్ కుమార్ మంగళవారం ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసినట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. వర్సిటీ పరిధిలో తాత్కాలిక సిబ్బందిగా పనిచేస్తున్న వారికి గత 13 నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి వేతనాల కోసం ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయాలని ఫైనాన్స్ అధికారులను, ఉన్నత విద్యా ప్రధాన కార్యదర్శిని, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్నను కలిసి త్వరగా జీతాలకు సంబంధించిన గ్రాంటును విడుదలయ్యే విధంగా చూడాలని కోరామన్నారు. అందుకు అధికారులు సానుకూలంగా స్పందిస్తూ వీలైన త్వరగా నిధులు విడుదల అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కృషి విజ్ఞాన కేంద్రం కుప్పం రైతులకు ఓ వరం

ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్

ప్రజాశక్తి- కుప్పం రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కుప్పం నియోజకవర్గానికి కృషి విజ్ఞాన కేంద్రం రావడం కుప్పం రైతులకు వరం లాంటిదని టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంబాపురం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రైతులకు ఆధునిక సేద్యంతో అధిక దిగుబడులు సాధించేందుకు కృషి విజ్ఞాన కేంద్రాన్ని కుప్పం రైతుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకువచ్చారని, ఈ కేంద్రం ద్వారా నూతన పరికరాలతో వ్యవసాయాన్ని ఎలా చేయాలన్న దానిపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా కేంద్రీయ విద్యాలయాన్ని కుప్పంకు తీసుకొస్తున్నట్లు తెలిపారు. 2019లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కార్గో ఎయిర్‌పోర్ట్‌కు స్థలాన్ని ఎంపిక చేసిందని, అయితే గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి ఒక ఇటుక కూడా వేయలేదని మండిపడ్డారు. అప్పట్లో కార్గో ఎయిర్‌పోర్ట్‌కు 500 ఎకరాలను సేకరించామని, ఎన్డీఏ ప్రభుత్వంలో 1100 ఎకరాల్లో డొమెస్టిక్ ఎయిర్ పోర్ట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎయిర్‌పోర్ట్ రావడంతో పరిశ్రమలు వస్తాయని ఆ పరిశ్రమల్లో స్థానికంగా ఉన్న నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందన్నారు. కుప్పం నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువత కోసం 2 వేల ఎకరాలలో పరిశ్రమ పార్కు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 500 ఎకరాల్లో మెగా ఫుడ్ పార్కు, 500 ఎకరాల్లో ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్ క్లస్టర్, మరో 500 ఎకరాల్లో స్పెషల్ ఎకనామిక్ జోన్, మిగిలిన 500 ఎకరాలు పలు పరిశ్రమలు తీసుకొచ్చి ఇక్కడి ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేయనున్నట్లు చెప్పారు. 30 నుంచి 40 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతారని, ఆయన చేసే అభివృద్ధి కార్యక్రమాలలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. జమీందారు కుటుంబంకులతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పి.ఎస్ మునిరత్నం, కడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, తహసీల్దార్ చిట్టిబాబు, ఎంపీడీవో సాయి లహరి, కుప్పం మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక ప్రజలు, టిడిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూ సర్వేపై అపోహలొద్దు..!

రైతులు సహకరించాలి: తహశీల్దార్

ప్రజాశక్తి -రామకుప్పం

కుప్పం నియోజవర్గంలోని శాంతిపురం, రామకుప్పం మండలాల పరిధిలో ఏర్పాటు చేయనున్న విమానాశ్రయం సమీపంలో ఏర్పాటు చేయాల్సిన ఇండస్ట్రియల్ కారిడార్ కోసం అవసరమైన భూముల పరిశీలన కోసం చేపట్టనున్న సర్వేకు రైతులు పూర్తిగా సహకరించాలని మండల తహశీల్దార్ బాబు కోరారు. మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో స్థానిక నేతలు, సర్వే కోసం ప్రభుత్వం నియమించిన ప్రత్యేక సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండస్ట్రియల్ కారిడార్ కోసం 2500 ఎకరాల భూములు అవసరం ఉన్నట్లు ప్రభుత్వం తెలిపిందన్నారు.. అందులో భాగంగా రామకుప్పం మండల పరిధిలోని మణీంద్రం, విజలాపురం, కిలాడిపోడు, శాంతిపురం మండల పరిధి అమ్మవారిపేట రెవిన్యూ గ్రామాల పరిధిలో ఉన్న ప్రభుత్వ, దరఖాస్తు, సెటిల్ మెంట్ భూములకు సంబంధించిన సర్వే నెంబర్లను సూచన ప్రాయంగా ప్రతిపాదించడం జరిగిందన్నారు.. ఈ భూములకు సంబంధించి క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి స్వభావం, ప్రస్తుతం ఆ భూముల స్థితి గతులు, వ్యవసాయం సాగు చేస్తున్న విధానం, ఎంత మంది రైతు కుటుంబాలు ఈ భూములపై ఆధారపడి బతుకుతున్నారు.. లేక వ్యవసాయానికి యోగ్యముగాలేని భూములా.. లేక అనాదినంగా ఉన్న బీడుగా వదిలేసిన భూముల అనే దానిపై సమగ్ర సర్వే చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా 8మంది డిప్యూటీ తహశీల్దార్లను, ఎనిమిది మంది సర్వేయర్లను నియమించడం జరిగిందని చెప్పారు. వీరు రేపటి నుంచి క్షేత్రస్థాయిలో పర్యటించి సమగ్ర నివేదిక తయారుచేసి ప్రభుత్వానికి అందజేయడం జరుగుతుందని, అంతే తప్ప ఇప్పుడే రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం ఎలాంటి అవసరాలకైనా భూములు తీసుకోవాలంటే రైతుల సంపూర్ణ అనుమతి, సహకారం తీసుకున్న తర్వాతనే తదుపరి కార్యాచరణ ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం కాబట్టి ఏ ఒక్క రైతుకు, ఏ ఒక్క కుటుంబానికి అన్యాయం జరగకుండా చేసే విధంగా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని ఆయన తెలిపారు. ఇందుకోసం గ్రామాలకి వచ్చే సిబ్బందికి రైతులు, గ్రామస్తులు సంపూర్ణ సహకారం అందించి సర్వేకు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, స్థానిక నేతలు శ్రీరామి రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, మంజునాథ రెడ్డి, వెంకటరమణ, రఘు, మురళి, సుబ్రమణ్యం, బాలు, భాస్కర్, భూ సర్వే కోసం వచ్చిన ప్రత్యేక రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమాల నిగ్గు తేల్చలేరా..?

కూటమి ప్రభుత్వానికి బాధ్యత ఉందా లేదా..?
అరాచక పెదిరెడ్డిపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదు..
మద్యం నిందితులతో లాలూచీ పడుతున్నారా..?
సర్కారు తీరుపై బీసీవై అధినేత రామచంద్ర యాదవ్ మండిపాటు..

ప్రజాశక్తి- పుంగనూరు

'మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫైల్స్ దగ్ధం చేస్తే ఇప్పటికీ విచారణ పేరుతో సాగదీస్తున్నారు.. భూములు కబ్జా చేసి, అరాచకాలు చేసిన పెద్దిరెడ్డిపై ఇప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారు.. సాక్షాత్తు సీఎం చంద్రబాబు మద్యం నిందితులతో రహస్య భేటీ అయినట్టు అనుమానాలు కలుగుతున్నాయి' అంటూ భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ మండి పడ్డారు.. ఆయన మాట్లాడుతూ.. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఒక అరాచక వాది అని, భూ కబ్జాలు చేశాడని, రైతుల నుండి పాలను తక్కువ ధరకు దోచుకున్నాడని, భూములు లాక్కుని పరిహారం ఎగొట్టి ప్రజలను బెదిరించి భయపెట్టి, అధికారులను లొంగ దీసుకుని అక్రమాలు చేశాడని ఆరోపించారు. వీటిపై అసలు విచారణ లేకుండా పుంగనూరు నియోజకవర్గంలో చిన్న పిల్లాడిని అడిగినా చెప్తారు.. అటువంటి పాపాల పెద్దిరెడ్డిని ఇప్పటికీ ఏమి చేయలేకపోయారని అన్నారు. పుంగనూరు వస్తే చంద్రబాబుపై రాళ్ళు వేయించి, తిరిగి అతనిపైనే అక్రమ కేసు పెట్టించి, క్యాడర్‌ని హింసించిన వ్యక్తిపై ఇప్పుడు టీడీపీ ప్రభుత్వం ప్రేమ చూపిస్తుందని, ఏమైనా అతనితో రహస్య బంధం కొనసాగిస్తున్నారా.. అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజలు గత అయిదేళ్ల పాలనతో విసిగిపోయారని, అరాచకాలు, అవినీతి, వివాదాలు, కక్ష సాధింపులు, కేసులతో అంత రివర్స్ పాలన సాగించారని దీంతో ప్రజలు కూటమికి చారిత్రక తీర్పు ఇచ్చారని అన్నారు. ఈ తీర్పు చంద్రబాబు బ్యాచ్‌పై బాధ్యత పెంచిందని, అందుకు అనుగుణంగా పరిపాలన సాగించాలన్నారు. గత అవినీతిని బయటకి తీయాలి, అక్రమార్కులను వదిలి పెట్టకూడదని అదే సమయంలో ప్రజలకు జవాబు దారీగా ఉండాలన్నారు. అలా కాదు, తాము దోచుకుంటాం.., వాళ్ళ అవినీతిలో వాటాలు తీసుకుంటామని ఈ ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని, ప్రజలతో పాటూ బీసీ యువజన పార్టీ కూడా నిత్యం ఈ ప్రభుత్వ పనితీరు పరిశీలిస్తూ ఉంటుందని హెచ్చరించారు.

ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
కర్షక, కార్మిక, శ్రామిక, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా సమస్యల పరిష్కారానికై తన అక్షరాయుధమనే పాశుపతాస్త్రాన్ని సంధిస్తూ నిత్య సంచలనాల వార్తా కథనాలతో ప్రజల పక్షంగా ఉంటూ నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు.
W. నాగరాజ కుమార్
Consultant of : All Industrial Approvals, Term Loans, Project Reports, EPCG Licence, Society Registrations, Proposals, Granting etc.,
#3-88, Upstairs, Opp: Co-Operative Town Bank, Rajeev Gandhi Road, Greamspet, Chittoor.
E-mail: wnagarakumar@gmail.com

ఆరోగ్యం, చదువు విషయంలో జాగ్రత్త వహించండి

వసతి గృహాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించండి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: పేద పిల్లల తల్లిదండ్రులు ప్రభుత్వంపై నమ్మకంతో వారి పిల్లలను వసతి గృహాల సంరక్షణలో ఉంచడం జరుగుతుందని, అలాంటి పిల్లల చదువు, ఆరోగ్యం విషయంలో సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాలు, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ, వసతి గృహాల జిల్లా అధికారులు, ప్రిన్సిపాల్స్, అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్‌తో వసతి గృహాల నిర్వహణ సంబంధిత అంశాలపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మితో కలిసి పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల చదువు, ఆరోగ్యంపై సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మరింత బాధ్యతతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూప్రకారం భోజనం అందించాలన్నారు. ప్రతి నెలా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, పిహెచ్‌సి పరిధిలోని బాలికలు వసతి గృహాలను మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు తరచుగా పరిశీలించి బాలికలకు అవసరమైన వైద్య సేవలు అందించి వారి సందేహాలను నివృత్తి చేయాలని ఆ దిశగా వైద్య ఆరోగ్యశాఖతో సమన్వయం చేసుకొని పని చేయాలన్నారు. విద్యార్థులకు సురక్షితమైన తాగునీరుని అందించేలా తాగునీటి ట్యాంకర్లను పంచాయతీ సెక్రెటరీతో సమన్వయం చేసుకొని శుభ్రం చేయించాలన్నారు. వసతి గృహాల వద్ద రాత్రి వేళల్లో భద్రతకు సంబంధించి రెసిడెన్షియల్ హాస్టల్స్‌లో ప్రతిరోజు రాత్రి ఇద్దరు టీచర్లు ఉండడం జరుగుతుందని గురుకుల పాఠశాలల అధికారి కలెక్టర్‌కు వివరించారు. బీసీ వసతి గృహాలకు సంబంధించి సంబంధిత వార్డెన్లు రాత్రి 9.30 గంటల వరకు వసతి గృహంలోనే ఉండడం జరుగుతుందని బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ కలెక్టర్‌కి వివరించారు. వసతి గృహాలలో పిల్లల భద్రతకు సంబంధించి నిర్లక్ష్యానికి తావివ్వరాదని అన్ని వసతి గృహాలలో వార్డెన్లు రాత్రిపూట ఎంతవరకు ఉన్నది నిర్ధారించేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. వార్డెన్లతో పాటు అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్లు విధిగా వారానికి నాలుగు హాస్టల్స్‌ను తనిఖీ చేసి నెలలో 12 హాస్టల్స్ విధిగా పరిశీలించాలన్నారు. పరిశీలనలో భాగంగా రిజిస్టర్ల నిర్వహణ, విద్యార్థుల వైద్యపరీక్షలు చేస్తున్నదీ లేనిది నిర్ధారించుకోవాలన్నారు. బాలికల వసతి గృహాలలో బాలికల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకోవాలని, వసతి గృహాలలో గతంలో ఉన్న పిల్లలు డ్రాప్ అయినట్లయితే అందుకు గల కారణాలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. వసతి గృహాలకు నిర్వహణ, సంబంధిత అంశాలకు సంబంధించి అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ల దృష్టికి వచ్చినట్లయితే జిల్లా అధికారికి సమాచారాన్ని అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో భాగంగా వసతి గృహాల నిర్వహణలో ప్రొవిజన్స్ అన్ని టెండర్ల మేరకు వసతిగృహాలకు అందడం జరుగుతుందని, కూరగాయలు, కోడిగుడ్లు, పాలు తదితర వస్తువులను వసతి గృహాలను బట్టి కొన్ని టెండర్ల ద్వారా కొన్ని వార్డెన్లు తీసుకురావడం జరుగుతుందని కలెక్టర్‌కు వివరించారు. రామకుప్పం మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎత్తులో నిర్మించడం, సరైన రోడ్డు సౌకర్యం లేని కారణంగా ప్రొవిజన్స్, గ్యాస్‌ను తీసుకొని వచ్చేందుకు చాలా అసౌకర్యంగా ఉండదని వెండార్స్ తెలుపుతున్నారని ప్రిన్సిపాల్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా.. రోడ్డు సౌకర్యం నిమిత్తం సిసి రోడ్డును ఏర్పాటు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిత్తూరులో 250 మంది ఉండే బాలికల వసతి గృహానికి బోరు ఉందని, పైపులైను సౌకర్యం కల్పించి నీటి ఎద్దడిని తీర్చాలని వార్డెన్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ఈ అంశానికి సంబంధించి ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వెంటనే చర్యలు చేపట్టేలా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సాంఘీక సంక్షేమ శాఖ కింద 41 ప్రీ మెట్రిక్, 16 పోస్ట్ మెట్రిక్ ఉన్న హాస్టళ్లలో 3,199 విద్యార్థులు, బిసి వెల్ఫేర్‌శాఖ కింద 25 ప్రీ మెట్రిక్, 13 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 2,381, గిరిజన సంశక్షేమ శాఖ కింద ఒక ప్రీ మెట్రిక్, 2 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 221 విద్యార్థులు కలరని జిల్లా సాంఘిక సంక్షేమాధికారి కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల డిసిటిఓ పద్మజ, బీసీ, ట్రైబల్, మైనారిటీ వెల్ఫేర్ అధికారులు రబ్బానీ బాష, మూర్తి, చిన్నారెడ్డి, అధికారులు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

అమ్మ భాషకు అంకితమవుదాం

గిడుగు జయంతి సభలో వక్తలు



ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: వేల సంవత్సరాల చరిత్ర కలిగిన మన తెలుగు బాష వారసత్వ సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దాన్ని పరిరక్షించుకోవాలని కట్టమంచి బాలకృష్ణారెడ్డి అన్నారు. మంగళవార చిత్తూరు నగరంలోని కట్టమంచి బాలకృష్ణారెడ్డి మ్యాంగో భవన్‌లో చిత్తూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు గిరిధరన్, ప్రధాన కార్యదర్శి సహదేవ నాయుడు ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు కవులు గాయకుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి చిత్తూరు జిల్లా నుండి సాహితీ సంస్థల పలువురు కవులు, రచయితలు పాల్గొని తెలుగు భాష ఔన్నత్యాన్ని తెలియజేస్తూ స్వీయ కవితా పఠనం చేశారు.

పెండింగ్ జీతాలు చెల్లించండి

కలెక్టరేట్ ఎదుట మద్యం దుకాణాల సిబ్బంది నిరసన

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ప్రభుత్వ బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సేల్స్ మాన్ సూపర్వైజర్ ,సెక్యూరిటీ గార్డ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ 2 నెలల జీతాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎటుట ముందు ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు ఆధ్వర్యంలో నిరసన తెలిపి కలెక్టర్‌కి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ గత రెండు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, తెలుగుదేశం ప్రభుత్వం బ్రాందీ షాపుల్లో పనిచేస్తున్న సిబ్బంది బాధలను అర్థం చేసుకొని పెండింగ్‌లో ఉన్న 2 నెలల జీతాలు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విజయ చక్రవర్తి, అశోక్, ఉమాపతి, రాజా వెంకటేష్, తిరుమల, సిబ్బంది పాల్గొన్నారు.

బొమ్మల మాంత్రికుడు

- క్వాలిటీలో రాజీలేదు..
- భక్తులకు నాణ్యమైన వినాయకుని బొమ్మలు అందించడమే లక్ష్యంగా..
- పేరుగాంచిన బొమ్మల కుమార్

ప్రజాశక్తి-కార్వేటినగరం

అతనొక బొమ్మల మాంత్రికుడు.. అతని చేయి పడిందంటే ఎటువంటి నాణ్యత లేని బొమ్మనైన సుందరంగా తీర్చిదిద్దుతాడు. చూపురాలను సైతం ఇట్టే ఆకట్టుకుంటాడు. అతనికి లాభంతో పనిలేదు.. కొనుగోలదారుల నుంచి నమ్మకం పెరగడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు. చిన్న వయస్సులో కాలంతో పోటీపడ్డాడు. మైండ్‌కి పదును పెట్టాడు. వినూత్నంగా ఆలోచించాడు.. కాలం పునాదులు వేసింది.. నిలబడ్డాడు. అతని నైపుణ్యాన్ని చేసే పనిని పదిమందికి తెలిపే ప్రయత్నంలో కథనం.. చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలం కొల్లగుంట పంచాయతీలో పవన్ కుమార్ ఆ గ్రామంలో సుమారుగా 20 సంవత్సరాల నుంచి వినాయక బొమ్మలను తయారుచేస్తున్నాడు. హోల్‌సేల్ దారులకు విక్రయిస్తుంటాడు. ఇతని చేతిలో బొమ్మ పడిందంటే అదిరిపోతుందని కొనుగోలదారులు అంటుంటారు. వినాయకుని బొమ్మలు వివిధ రూపాల్లో తయారుచేసి విక్రయిస్తుంటాడు. ఇతని దగ్గర 3అడుగుల నుంచి 16అడుగుల ఎత్తువరకు బొమ్మలను తయారు చేస్తాడు. సుమారుగా 150 బొమ్మలు విక్రయానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి వాడే మెటీరియల్ మొత్తం క్వాలిటిగా ఉంటుందని అతను చెబుతున్నాడు. సంవత్సరం పొడవునా ఈ బొమ్మల తయారీలో నిమగ్నం అవుతాడు. ఇతని దగ్గర 5, 6 కుటుంబాల వారు పనిచేస్తుంటారు. వారికి అన్ని తానే చూసుకుంటాడు. అందువలనే చుట్టు గ్రామాలలో వినాయకుని బొమ్మలు తయారుచేసి బొమ్మల కుమార్‌గా పేరు ప్రసిద్ధిగాంచింది. దీనిబట్టి ఆలోచిస్తే అతను ఎంతలా క్వాలిటీలో రాజీ పోకుండా బొమ్మలు తయారు చేస్తాడు ఇటే అర్థమవుతుంది. ఇతను తయారుచేసిన బొమ్మలను పక్క రాష్ట్రమైన బెంగుళూరు, తమిళనాడు రాష్ట్రాలలో నుంచి ఆంధ్రకు వచ్చి అధిక సంఖ్యలో బొమ్మలను కొనుగోలు చేసి తీసుకెళ్తారు. అక్కడితో పోలిస్తే చానా తక్కువ ధరలకు బొమ్మలు వస్తాయని కొనుగోలుదారుల అభిప్రాయం. అందుకే ఆంధ్రకు వచ్చి పవన్ కుమార్ దగ్గర సంవత్సరం ముందుగా ఆర్డర్ పెట్టి కొనుగోలు చేసి మరీ తీసుకెళ్తారు. దీంతో అతని నైపుణ్యాన్ని ఇట్టే అర్థం చేసుకోవచ్చు. సీజన్ ముగిసిన తర్వాత వచ్చిన కొద్దిపాటి ఆదాయం స్థానికులకు, కుటుంబ సభ్యులకు, వివిధ ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగిస్తూ సమాజసేవ చేస్తుంటాడు. పదిమందిలో గుర్తింపు పొందాడు.

క్వాలిటీలో రాజీలేదు..

బొమ్మల తయారీలో నాణ్యమైన మెటీరియల్‌ని ఉపయోగిస్తాను, పర్యావరణకు హాని చెయ్యని కెమికల్స్ను ఉపయోగిస్తాం. వినాయకుని బొమ్మల తయారీలో రాజీలేని పోరాటం ఉంటుంది.

- పవన్ కుమార్, కొల్లాగుంట గ్రామం, కార్వేటినగరం మండలం

నిత్య విద్యా కృషీవలుడు ‘యనమల’

అవార్డులతో ప్రధానోపాధ్యాయులు యనమల జయకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - సదుం
‘విద్య... విద్యార్థులు ... పాఠశాల అభివృద్ధి ... ప్రకృతి .. వృక్షాలు... వాటి విత్తనాలు...’తో యనమల జయ కుమార్ రెడ్డి జీవితం ముడిపడి ఉంటుంది. తన వ్యక్తిగత పనుల కన్నా విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని.. నిరంతరం పిల్లల ధ్యాసతోనే తపించే గొప్ప గుణ గణాలు కలిగిన విద్యాకృషీవలుడు. తన తండ్రి వై. వెంకటరమణారెడ్డి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ... తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ.. ప్రస్తుతం సదుం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. తన జీవన శైలి మొత్తం విద్యార్థులకు మార్గదర్శకుడై 1992-94 వ సంవత్సరంలో ఉపాధ్యాయ వృత్తిని గౌరవప్రదంగా స్వీకరించాడు. ఆనాటి నుండి ఈనాటి వరకు సుమారుగా 32 సంవత్సరాల నుండీ విద్యార్థుల జీవితాల్లో వెలుగు చూపే పనిలో నిరంతరం కృషి చేస్తున్నారు. అంతేకాకుండా..సమాజ సేవ చేయాలన్న మరో కోణంలో ఆలోచించి ‘లైన్స్ క్లబ్’ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారు. ప్రకృతి ప్రేమికుడిగా ప్రకృతిలో లభించే వివిధ రకాల వృక్షాలు నుండి విత్తనాలను సేకరించి, అదే విత్తనాలను తన సొంత ఖర్చుతో శుద్ధి పరిచి, పేడ మట్టితో కలిపి ‘సీడ్ బాల్స్’ గా తయారుచేసి, పాఠశాల సెలవుల్లో విద్యార్థులు, కూలీలు సహకారంతో ‘సీడ్ బాల్స్’ను అటవీ ప్రాంతంలో వెదజల్లే కార్యక్రమాన్ని గొప్పగా చేపట్టారు. ఆయన చేస్తున్న సేవలకు గాను ‘లైన్స్ క్లబ్’ ద్వారా ఎన్నో ‘ప్రశంసా పత్రాలు’, ‘షీల్డ్’లను అందుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఆయన అందిస్తున్న సేవలను గుర్తించిన ప్రభుత్వం 2001లో బెస్ట్ ఎంఆర్పిగా, 2005 లో చిత్తూరు జిల్లాలో బెస్ట్ ఉపాధ్యాయుడుగా, 2011లో స్టేట్ లెవెల్ బెస్ట్ టీచర్ అవార్డు (చదలవాడ ట్రస్ట్ ద్వారా), 2013 లో బెస్ట్ టీచర్ (చెలిమి అవార్డు), ‘లైన్స్ క్లబ్’ ద్వారా నాలుగు ఇంటర్నేషనల్ పిన్స్(హానర్), ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ గా మూడు సంవత్సరాలు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. 10 లక్షల ‘సీడ్ బాల్స్’ తయారు చేసినందుకు, 25 లక్షల ‘విత్తనాలను’ సేకరించినందుకు “ఎక్సలెన్సీ అవార్డు” లైన్స్ క్లబ్ ద్వారా ప్రశంసా పత్రాలు, షీల్డ్ లు తన సొంతం చేసుకున్నారు. ఆయన సేవలు అమోఘం.. ప్రకృతిని ప్రేమిస్తూ, విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే ఆయన జీవిత లక్ష్యం అని ‘ప్రజాశక్తి’కి తెలిపారు.

సొంత డబ్బులతో విత్తన శుద్ధి

‘విజేత’ లోనే ‘మీ విజయం’

ప్రజాశక్తి -బంగారుపాళ్యం
విజేత పాఠశాలలోనే మీ పిల్లలు విజయం సాధిస్తారని పాఠశాల కరస్పాండెంట్ గజేంద్ర, గంగరాజులు, జయ చంద్ర అన్నారు. మండల కేంద్రంలోనిదశాబ్ద కాలం పాటు విద్యార్థిని విద్యార్థులకు విజేత ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులకు విద్య నేర్పిస్తోంది. పాఠశాలలో అనుభవము, అంకితభావం కలిగిన అధ్యాపకులు ఉన్నారని, చదువులో వెనుకబడిన విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారిని ఉజ్వల భవిష్యత్ తోడ్పడుతున్నామని, పాఠశాలలో ప్రతిరోజూ సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి ఆరోజు జరిగిన అంశాలపై చదివించి ప్రతిరోజు పరీక్షా విధానంలో జరుపుతున్నామని, ఆ ఘనతే గత సంవత్సరంలో మండల మొదటి స్థానానికి దోహద పడిందని తెలిపారు. పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్, కరాటే, యోగ క్రీడల పట్ల తర్ఫీదు ఇచ్చేందుకు ప్రత్యేక ఉపాధ్యాయులు కలరని, పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు శుద్ధినీరు అందించి వారి ఆరోగ్యానికి సహకరిస్తున్నామని, ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కలదని చెప్పారు. మీ పిల్లలను విజేతలో చేర్పించి విజయాల పరంపరం కొనసాగించే విధంగా సహకరించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలి

జగదీశ్వర్

ప్రజాశక్తి -బంగారుపాళ్యం
బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని, పనిలో కాదని జిల్లా సహాయ బాల కార్మికుల నిర్మూలన అధికారి జగదీశ్వర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పలు దుకాణ సముదాయాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలను విధుల్లో చేర్చుకునేందుకు 18 సంవత్సరాల నిండాలని, బాలలను పనిలో ఉంచుకోరాదని, చట్టాన్ని అతిక్రమించి పనిలో ఉంచుకున్న యాజమాన్యంపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వల్లెమ్మ, జిల్లా బాలల పరిరక్షణ సమితి మురళి, అరుణ, అంగన్వాడి కార్యకర్తలు భారతి, జానకి, సుజాత గ్రామ మహిళ సంరక్షకురాలు తదితరులు పాల్గొన్నారు.